ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

వార్త



శనివారం 20, జూన్ 2026 8 పేజీలు




# కల్యాణ లక్ష్మి కోసం

## 2023లో చనిపోయిన వ్యక్తికి 2024లో పెళ్లి చేశారు

**బూర్గంపాడు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పుట్టుకొస్తున్న దొంగ పత్రాలు**

**తూతూ మంత్రపు తనిఖీలతో చెక్కుల పంపిణీ**

**చనిపోయిన వ్యక్తి ఎలా బతికి వచ్చాడు**



పినపాక నియోజకవర్గ ప్రతినిధి, ప్రభాతవార్త, జూన్ 19

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పథకాలలో "కల్యాణ లక్ష్మీ"పథకానికి ఎంతో ప్రత్యేకత ఉంది. నిరుపేద కుటుంబాలలో కల్యాణం కడు ఆర్థిక భారాలతో ఆయా కుటుంబాలను అప్పుల పాలు చేస్తుందని భావించి ప్రభుత్వ కల్యాణం చేసిన ఆడపిల్ల తల్లికి చేయూత అందించేందుకు ఈ పథకం ఎంతగానో ఉపయోగపడింది. ఈ పథకాన్ని పక్క దారి పట్టించిన అధికార యంత్రాంగం ఏకంగా చనిపోయిన ఓ వ్యక్తి ని ఏడాది తరువాత బతికించి తాజాగా పెళ్లి జరిగి నట్లు పత్రాలు సృష్టించేశారు. పెళ్లి జరిగిన జంటలు తమ ఆధార్ కార్డులు, పెళ్లి తంతు కు సంబంధించిన ఫోటోలతో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో సమర్పించి పెళ్లి జంట తో పాటు ఇరు వైపులా పెద్ద మనుషులు సాక్షి సంతకాలు చేస్తేనే పెళ్లి ధ్రువీకరణ పత్రం అందించాల్సిన రిజిస్ట్రార్ కార్యాలయంలో దొర్లిన తప్పు ఏకంగా ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తిని బతికించి నట్లయ్యింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు మున్సిపల్ పరిధిలో శివలింగాపురం గ్రామానికి చెందిన పట్నాల సాయి కుమార్ 2019 లో ఇదే మున్సిపాలిటీ లోని చర్చ్ ప్రాంతానికి చెందిన ఇదునూరి సాయి ప్రసన్న ను పెద్దల సమక్షంలో పెళ్లి చేసుకున్నాడు.

2వ పేజీలో...

## నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులు..

# పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులు త్వరితగతిన జరగాలి**

**అత్యాధునిక వసతులతో పొనేకల్ లో యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణం**

**ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కాలేజ్, పొన్నేకల్ లోని యంగ్ ఇండియా స్కూల్ నిర్మాణ పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్**



2వ పేజీలో...

ఖమ్మం, జూన్ 18, ప్రభాతవార్త : ఖమ్మం రూరల్ మండల పరిధిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను వేగవంతంగా, నియమిత గడువు లోపు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. శుక్రవారం పాలేరు నియోజకవర్గం పరిధిలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లిలో 108 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## సరస్వతి దేవి

# తలదించుకునేలా !!

## పుస్తకాల పేరుతో రూ.కోట్లలో వ్యాపారం..!



**ఇల్లందు, ప్రభాతవార్త : ప్రభుత్వ పుస్తకాలు ఉచితం.. ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీ మాత్రం పరాకాష్టకువిద్యను సేవగా కాకుండా వ్యాపారంగా మార్చిన కొందరు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు, బుక్ స్టాల్ నిర్వాహకులు కలిసి తల్లిదండ్రుల జేబులను గుల్ల చేస్తున్నారనే విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. విద్యార్థుల భవిష్యత్తును కారణంగా చూపిస్తూ ప్రతి విద్యా సంవత్సరం ప్రారంభంలో వేల రూపాయల విలువైన పుస్తకాలు, వర్క్‌బుక్స్, నోట్‌బుక్స్ పేరుతో భారీగా వసూళ్లు చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.**

**ప్రభుత్వ పుస్తకాల ధర వందల్లో. తల్లిదండ్రులపై భారం వేలల్లో..!**

**జీరో దందాతో తెల్ల కాగితాలపై బిల్లులు**

**పాఠశాలల, బుక్ స్టాల్ యజమానులు కుమ్మక్కు అడ్డగోలు దోపిడీ**

**కేవలం పుస్తకాల కమిషన్ల తోటే పాఠశాలలకు రూ.లక్షల్లో ఇన్ కమ్**

**ఏడాదికి అధికారులకు భారీగానే ముడుపులు..??**

**ముడుపుల మూలంగానే పట్టించుకోని ఆ శాఖ అధికారులు..?**

### వందల రూపాయల పుస్తకాలు... వేల రూపాయల బిల్లులు

ప్రభుత్వం అందించే పాఠ్యపుస్తకాల ధరలు వందల రూపాయల్లోనే ఉండగా, ప్రైవేట్ పాఠశాలలు మాత్రం ప్రత్యేక పుస్తకాలు, ప్రాక్టీస్ బుక్స్, యాక్టివిటీ బుక్స్ పేరుతో ఒక విద్యార్థిపై రూ.3 వేల నుంచి రూ.15 వేల వరకు భారం మోపుతున్నాయి. పాఠశాల సూచించిన బుక్ స్టాల్ నుంచే కొనాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### పాఠశాలలు - బుక్ స్టాళ్ల కుమ్మక్కు..?

కొన్ని పాఠశాలలు ఎంపిక చేసిన బుక్ స్టాళ్లతో ఒప్పందాలు కుదుర్చుకుని,

2వ పేజీలో...

## సరస్వతి దేవి తలదించుకునేలా..!!

మొదటి పేజీ తరువాయి..

విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అక్కడే విక్రయించే విధంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. దీనివల్ల మార్కెట్‌లో తక్కువ ధరకు లభించే పుస్తకాలు కూడా అధిక ధరలకు విక్రయమవుతున్నాయని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కమిషన్ల రూపంలో లక్షల ఆదాయంపుస్తకాల విక్రయాలపై పాఠశాలలకు భారీ కమిషన్లు అందుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి విద్యార్థిపై వందల నుంచి వేల రూపాయల వరకు కమిషన్ వస్తుండటంతో కొన్ని పాఠశాలలు పుస్తకాల విక్రయాన్నే ఆదాయ వనరుగా మార్చుకున్నాయని విద్యార్థుల తల్లిదండ్రులు విమర్శిస్తున్నారు.

**తెల్ల కాగితాలపై బిల్లులు.. జీరో దందా..?**

కొన్ని చోట్ల పుస్తకాల కొనుగోళ్లకు సరైన జీఎస్టీ బిల్లులు ఇవ్వకుండా, సాధారణ కాగితాలపై వివరాలు రాసి డబ్బులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి పన్ను నష్టం కలగడమే కాకుండా, తల్లిదండ్రులకు కూడా సరైన లెక్కలు అందడం లేదని చెబుతున్నారు. ఫిర్యాదులు ఉన్నా స్పందించని అధికారులుప్రతి ఏడాది తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు వస్తున్నప్పటికీ, విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాల విక్రయాలు జరుగుతున్నా కఠిన చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

**ముడుపుల మాయలో పర్యవేక్షణ మాయం..?**

కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థల నుంచి అధికారులకు భారీ మొత్తాల్లో ముడుపులు అందుతున్నాయనే ఆరోపణలు ప్రజల్లో వినిపిస్తున్నాయి. అందుకే అక్రమాలు బహిరంగంగా జరుగుతున్నా చర్యలు తీసుకోవడం లేదని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. ఈ ఆరోపణలపై ప్రభుత్వం, విజిలెన్స్ విభాగాలు విచారణ చేపట్టాలని డిమాండ్లు వస్తున్నాయి. తల్లిదండ్రుల డిమాండ్‌పాఠశాలలు సూచించే బుక్ స్టాళ్ల విధానాన్ని రద్దు చేయాలని, ఏ దుకాణంలోనైనా పుస్తకాలు కొనుగోలు చేసే స్వేచ్ఛ కల్పించాలని, పుస్తకాల ధరలపై నియంత్రణ తీసుకురావాలని, అక్రమ వసూళ్లపై ప్రత్యేక దర్యాప్తు నిర్వహించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రభుత్వం జోక్యం చేసుకోవాల్సిన అవసరం**

విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడిన విద్యా రంగంలో వ్యాపార ధోరణులకు అడ్డుకట్ట వేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ప్రైవేట్ పాఠశాలలు, బుక్ స్టాళ్ల కుమ్మక్కుతో జరుగుతున్న అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటేనే తల్లిదండ్రులకు న్యాయం జరుగుతుందని ప్రజలు అభిప్రాయ పడుతున్నారు.

## కళ్యాణలక్ష్మి కోసం...

మొదటి పేజీ తరువాయి..

వారికి ఒక బాబు కూడా ఉన్నాడు. 19 సెప్టెంబర్ 2023 లో సాయికుమార్ ఆర్థిక ఇబ్బందులు తాళలేక గడ్డి మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. స్థానికంగా వైద్యం చేసిన వైద్యులు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. వైద్యం అందేలోపే సాయి కుమార్ మృతి చెందాడు. ఈ ఘటన పై సాయి కుమార్ తల్లి శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆత్మహత్య గా కేసు నమోదు చేసిన మణుగూరు పోలీసులు విచారణ అనంతరం సాయి మృతి వేధింపుల మూలంగా జరిగింది అని ఓ వ్యక్తి పై కేసు నమోదు చేశారు. ఇంత తతంగం జరిగిన సాయి కుమార్ ని 20 మే 2024 సాయి ప్రసన్న పెళ్లి చేసుకున్నట్లు సబ్ రిజిస్ట్రార్ ధృవీకరణ పత్రం ఇవ్వడం విడ్డూరంగా ఉంది. ఈ దొంగ పత్రాలు ఏ మాత్రం పరిశీలించకుండానే స్థానిక రెవిన్యూ యంత్రంగం సాయి ప్రసన్న తల్లి సత్యవతి పేరిట చెక్కుల పంపిణీ చేసేసారు. ఒక యువకుడు బలవన్మరణానికి పాల్పడి చనిపోతే ఎవ్వో ఆ కుటుంబాన్ని ఆదుకోవడం కోసం మరో రకంగా ఆసరా అందించేందుకు అనేక పథకాలు ప్రభుత్వ పరిధిలో అందు బాటులో ఉన్నాయి. ఈ విషయం తెలిసిన పలువురు చనిపోయిన వారిని కూడా బతికించడం, బతికున్న వారిని చనిపోయిన జాబితాలో చేర్చడం మణుగూరు రెవిన్యూ వారికే సాధ్యం అని ముక్కున వేలేసుకుంటున్నారు. కళ్యాణ లక్ష్మీ అమలులో ఇదేమి కొత్త కాదని తెలంగాణ ప్రభుత్వం పథకం ప్రకటించడానికి ముందు దశాబ్దం క్రితం జరిగిన పెళ్లిళ్లకు కూడా ఈ స్కీమ్ వర్తింపచేసిన ఘనత కలిగిన అధికార యంత్రాంగం స్థానికంగా పనిచేస్తూ ఉన్నతాధికారులను, పాలకులను బురిడీ కొట్టిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రధానంగా 2023 తరువాతే ఈ పథకంలో పదుల సంఖ్యలో దొంగ కళ్యాణలక్ష్మి లబ్ది దారులు పుట్టుకొచ్చారని స్థానికులు పిర్యాదు చేస్తున్నారు. పట్నాల సాయికుమార్ ఘటన పై విచారణ జరిపితే మరిన్ని కుంభకోణాలు వెలుగులోకి వస్తాయని భావిస్తున్నారు.

## నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

బాయ్స్, గర్ల్స్ హాస్టల్ భవనాలు, ప్రధాన భవనం, అకాడమిక్ బ్లాక్ నిర్మాణాల పనుల పురోగతిని పరిశీలించారు. కార్మికులను పెంచి అనుసంధానంగా పనులు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం పొన్నేకల్ లో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నిర్మాణ ప్రాంతాలను తిరుగుతూ, పనుల నాణ్యతను, భవనాల నమూనా మ్యాప్ లను పర్యవేక్షించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల వద్ద లింక్, అంతర్గత రోడ్లు, ప్రణాళిక ప్రకారం 4 జూనియర్, 9 సీనియర్ హాస్టల్ బ్లాకులు, వెయిటింగ్ హాల్, అకాడమిక్ బ్లాక్ భవనాల నిర్మాణంకు కార్మికులకు అత్యధికంగా పెంచి, పనులను త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యా రంగం అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన ఉన్నత విద్య, మెరుగైన ఉపాధి కోర్సులను అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నిర్మాణం పూర్తయితే స్థానిక యువతకు సాంకేతిక విద్య అందుబాటులోకి వచ్చి, వారి భవిష్యత్తుకు బలమైన పునాది ఏర్పడుతుందని అన్నారు. అదే విధంగా యంగ్ ఇండియా స్కూల్ పూర్తి కావడంతో పరిసర ప్రాంతాల విద్యార్థులకు మంచి విద్య అవకాశాలు అందుతాయని తెలిపారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ ఇంజనీరింగ్ అధికారి బుగ్గయ్య, ఖమ్మం రూరల్ మండల తహసీల్దారు యం. వినోదేందర్ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 'దేశ భవితకు దిక్సూచి రాహుల్ గాంధీ'

**భావి భారత ప్రధానిగా చూడడమే ప్రజల ఆకాంక్ష**

**మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు..**

ఖమ్మం గాంధీచౌక్, ప్రభాతవార్త, జూన్ 19

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ భవితకు దిక్సూచి అని, ఆయనను భావి భారత ప్రధానిగా చూడడమే యావత్ దేశ ప్రజల ఆకాంక్ష అని తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ 56వ జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఖమ్మం శ్రీనగర్ కాలనీలోని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో వేడుకలు ఘనంగా జరిగాయి. తుంబూరు దయాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీ కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అలుపెరగని పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీ త్వరలోనే ప్రధాని పీఠాన్ని అధిరోహించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాపక్షపాతి అయిన ఆయన నాయకత్వంలో దేశం మరింత ప్రగతి పథంలో పయనిస్తుందని ఆకాంక్షి ంచారు.

ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని బేబీ స్వర్ణకుమారి, ఏదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడు తోట వీరభద్రం, పార్టీ ముఖ్య నాయకులు మద్ది వీరారెడ్డి, వెంకటకృష్ణ, ఉమ్మినేని కృష్ణ, షేక్ ఇమామ్, రంజిత్ నాయక్, రవి, పీఎస్ఆర్ సోషల్ మీడియా వారియర్స్ ఆరెంపుల బద్రిసాయి, బొడ్డు హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలి

మహబూబాబాద్ ప్రతినిధి, ప్రభాతవార్త:



భూధార్, భూభారతి దరఖాస్తుల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డిఎస్ లోకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి కలెక్టర్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న భూధార్ సర్వే కార్యక్రమాన్ని వేగవంతంగా పూర్తిచేయాలని, భూ యజమానికి కచ్చితమైన భూ వివరాలు నమోదు అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. సాదాబైనామా దరఖాస్తుల పరిశీలనను వేగవంతం చేసి అర్హులైన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని భూములకు సంబంధించిన పెండింగ్ అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని పూర్తి చేయాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అనిల్‌కుమార్, రెవెన్యూశాఖ అధికారులు పాల్గొన్నారు.

## నేడు మహాదేవపూర్ పరిధిలో విద్యుత్ సరఫరా నిలిపివేత

మహాదేవపూర్, జూన్ 19, ప్రభాతవార్త

మహాదేవపూర్ మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల విద్యుత్ వినియోగదారులకు విద్యుత్ శాఖ అధికారులు ఒక ముఖ్యమైన ప్రకటన విడుదల చేశారు. నేడు శనివారం విద్యుత్ సబ్‌స్టేషన్లలో అత్యవసర మరమ్మత్తులు మరియు నిర్వహణ పనులు చేపట్టనున్నారు. ఈ పనుల దృష్ట్యా మహాదేవపూర్, సూరారం, మరియు పెద్దంపేట సబ్‌స్టేషన్ల పరిధిలోని అన్ని గ్రామాలలో నేడు ఉదయం 9 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు రెండు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందన్నారు. కావున, ఆయా సబ్‌స్టేషన్ల పరిధిలోని గృహ, వ్యాపార, మరియు వ్యవసాయ విద్యుత్ వినియోగదారులు ఈ సమయాన్ని గమనించి, తమ పనులను ముందే సర్దుబాటు చేసుకోవాలని అధికారులు కోరారు. ఈ తాత్కాలిక అంతరాయానికి వినియోగదారులు సిబ్బందికి సహకరించవలసిందిగా విద్యుత్ శాఖ అధికారులు విజ్ఞప్తి చేశారు.

## వర్ధన్నపేట మున్సిపల్ కమిషనర్‌గా జి. అశోక్ బాధ్యతలు స్వీకరణ

వర్ధన్నపేట/జూన్ 19 ప్రభాత వార్త



వర్ధన్నపేట మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా జి. అశోక్ ఈ రోజు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఆయనను కలిసి, మొక్కను అందజేసి శాలువాతో సత్కరించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడమే తమ ప్రాధాన్యత అని తెలిపారు. పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు , మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేస్తామని, పారదర్శకమైన పాలన అందిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొని నూతన కమిషనర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శిక్షణ

వర్ధన్నపేట/జూన్ 19 ప్రభాత వార్తప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అన్నఅక్క మెంటార్‌షిప్ ప్రోగ్రాంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ , డిజిటల్ లెర్నింగ్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి. పోశయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో, విద్యార్థులు అకడమిక్ విద్యతో పాటు సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వారి డిగ్రీ మెమోలో అదనపు క్రెడిట్ కేటాయిస్తామని వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రాజు తెలిపారు. నోడల్ ఆఫీసర్లు డాక్టర్ సిహెచ్. స్నేహలత రెడ్డి, డాక్టర్ నేరెళ్ల శ్రీనివాస్, డాక్టర్ జి. రజిత సమన్వయం చేయగా, వాగ్దేవి ఇంజనీరింగ్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. కల్యాణి మాస్టర్ ట్రైనర్‌గా వ్యవహరించి విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలో పుస్తకాలు నోట్స్‌లు పంపిణీ

బూర్గంపహాడ్, ప్రభాతవార్త: బూర్గంపహాడ్ పరిధిలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో ఎస్సీ కాలనీ లోనీ ఎంపియుపి ఎస్ స్కూల్ నందు నూతన పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు సర్పంచ్ తాటి వాణి, ఉప సర్పంచ్ మోహన్ రావు చేతుల మీదుగా అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పిల్లలందరు మంచిగా చదువుకోవాలని తల్లిదండ్రుల కష్టాలను చూసి ఉన్నత స్థాయిలోకి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామపంచాయతీ



కార్యదర్శి నాగిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలకు ఉపయోగపడే మొక్కలు ఆరోగ్యకరం

## - ఐటీడీఏ పీవో రాహుల్

**సారపాక, ప్రభాతవార్త:** ప్రతి మనిషి దైనందన జీవితంలో భాగంగా ఎటువంటి రుగ్మతలు దరిచేరనీయకుండా ఉండాలంటే పర్యావరణం పచ్చధనం పరిశుభ్రంగా ఉండాలంటే తప్పనిసరిగా పర్యావరణాన్ని కాపాడుకొనుటకు విరివిగా ప్రజలకు ఉపయోగపడే వివిధ రకాల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకుంటే వాతావరణం ఆహ్లాదకరంగా ఉండి ఎటువంటి అనారోగ్యాలు దరి చేరవని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం తన చాంబర్లో ఫారెస్ట్, ఐ టి సి, ఎం ఎన్ ఆర్ ఏ జి ఎస్, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి సారపాక గ్రామపంచాయతీలో లక్షల మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా ప్రణాళికలు రూపొందించడానికి ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతమైన సారపాకలో పర్యావరణం కలుషితం కాకుండా సారపాక గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో వనమహోత్సవంలో భాగంగా సంవత్సరానికి 25 వేల మొక్కలు చొప్పున నాలుగు సంవత్సరాలకు లక్ష మొక్కలు సారపాక లోని ప్రజలు ఎక్కువగా సంచరించే ఖాళీ ప్రదేశాలలో గోదావరి పరివాహక ప్రాంతాలలో ముఖ్యమైన కూడళ్లలో ప్రజలకు ఉపయోగపడే కార్బన్డయాక్సైడ్ ను పీల్చుకొని ఆక్సిజన్ అందించే మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత తీసుకునే విధంగా సంబంధిత అధికారులు ప్రణాళికలు రూపొందించుకోవాలని అన్నారు. ముఖ్యంగా గానుగ, వేప, చింత, జామ, నేరేడు చెట్లతోపాటు వివిధ రకాల పండ్లకు సంబంధించిన మొక్కలను నాటాలని అన్నారు. లక్ష మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతను పగడ్బందీగా తీసుకోవడానికి ఫారెస్ట్,ఐటిసి,



ఎంఆర్ఇజిఎస్ అధికారులు గ్రామపంచాయతీ వారికి వివిధ రకాలు మొక్కలు అందించి వాటిని క్రమమైన పద్ధతిలో నాటించి ఈ కార్యక్రమం దిగ్విజయంగా విజయవంతం అవ్వడానికి సహకరించాలని ఆయన అన్నారు. అలాగే ఈ వన మహోత్సవం కార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసి గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలలో మనకు ప్రాణవాయువును ప్రసాదించే చెట్లను నాటి వాటిని సక్రమంగా పెంచి వాతావరణం కలుషితం కాకుండా చూడాలని అన్నారు. చెట్లను పెంచడం వలన పరిసరాలు శుభ్రంగా ఉండి మనకు ఎటువంటి అనారోగ్యాలు దరిచేరవని అందుకుప్రతి ఒక్కరు పర్యావరణాన్ని పరిరక్షించుకుంటూ ప్రాణవాయువు ఇచ్చే మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని, పర్యావరణ పరిరక్షణ మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందని, మానవాళి అంతా ఆరోగ్యంగా ఉండాలంటే మన చుట్టూ ఉన్న పరిసరాలు పచ్చదనంతో కళకళలాడాలని, అందుకు తప్పనిసరిగా మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, సారపాక సర్పంచ్ కిషోర్ శివరామ నాయక్, ఫారెస్ట్ డిఆర్ఓ ధారావత్ కృష్ణ, ఐటిసి డిప్యూటీ జిఎం విశ్వనాథం, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య సదుపాయాలు

## - లక్ష్మీనగరం పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసిన సర్పంచ్ రాజమ్మ

దుమ్ముగూడెం ప్రభాతవార్త : లక్ష్మీ నగరం మండల పరిషత్ ప్రాథమిక



పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు బొడ్డు నాగేశ్వర రావు అధ్యక్షతన పాఠశాల విద్యార్థులకు గ్రామ సర్పంచ్ సరియం రాజమ్మ గ్రామ సెక్రెటరీ వేముల రాజరాజేశ్వరి చేతుల మీదుగా శుక్రవారం ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు పలకలు పెన్నులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ రాజమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో ఎటువంటి ఫీజులు లేకుండా ఉచితంగా పాఠ్యపుస్తకాలు రాత పుస్తకాలు మధ్యాహ్న భోజనం ఇతర సౌకర్యాలను గ్రామస్తులు వినియోగించుకోవాలని విద్యార్థులు ప్రతిరోజు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై విద్యనభ్యసించాలని అన్నారు అనంతరం పాఠశాల సిబ్బంది గ్రామస్తులు గ్రామ సర్పంచ్ గ్రామ సెక్రెటరీ లను సన్మానించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని హైమావతి ఆర్లగూడెం సెక్రెటరీ శైలజ రెడ్డి అంజుబాక సెక్రటరీ సంధ్య గ్రామస్తులు మహమ్మద్ బేగ్ బేరి వీరేందర్ రెడ్డి డింగి సందీప్ రెడ్డి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# సీతమ్మ సాగర్ భూనిర్వాసులతో సమావేశం

## - సమావేశంలో పాల్గొన్న భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట

దుమ్ముగూడెం ప్రభాతవార్త: దుమ్ముగూడెం మండలం పర్ణశాల గ్రామపంచాయతీ వద్ద శుక్రవారం సీతమ్మ సాగర్ భూనిర్వాసితులతో అవార్డు ఎంక్వైరీ గ్రామసభ జరిగింది ఈ గ్రామ సభకు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట హాజరయ్యారు మండల పరిధిలోని భూ నిర్వాసిత గ్రామాలైన పర్ణశాల నారాయణపురం సీతమ్మ సాగర్ భూనిర్వాసిత రైతాంగంతో ఈ గ్రామ సభ నిర్వహించారు మూడవ విడత జరిగిన గ్రామసభలో సబ్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్వాసిత రైతాంగానికి ఎకరానికి 15 లక్షల 75 వేల రూపాయలు అందించడానికి సిద్ధంగా ఉందని తమ అభిప్రాయాలు తెలుపమని ఆయన తెలిపారు ఈ సందర్భంగా చర్ల దుమ్ముగూడెం మండలాల సీతమ్మ సాగర్ భూ నిర్వాసితుల రైతాంగం అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు కొందరు రైతులు కలిసి సబ్ కలెక్టర్ కు ఒక వినతి పత్రాన్ని సమర్పించారు సంవత్సరానికి రెండు పంటలు పండి భూమి పైనే ఆధారపడి



జీవిస్తున్న రైతాంగానికి ఎకరానికి 30 లక్షల రూపాయల నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు రైతుల విజ్ఞప్తిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని సబ్ కలెక్టర్ రైతాంగానికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం తహసిల్దార్ మామిడి అశోక్ కుమార్ నయాబ్ తాసిల్దార్ భరణిబాబు సర్పంచ్ వాగే ఖాదర్ బాబు గిరిదావర్లు కల్లూరి వెంకటేశ్వరరావు నరసింహారావు పలువురు రెవెన్యూ సిబ్బంది భూ నిర్వాసిత రైతాంగం తదితరులు పాల్గొన్నారు.

# దుమ్ముగూడెంలో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**దుమ్ముగూడెం ప్రభాతవార్త:** దుమ్ముగూడెం మండలం లక్ష్మీనరం



గ్రామంలో నున్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షుడు పార్టీ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు స్థానిక ఎంపీపీ పాఠశాల అంగన్వాడి కార్యాలయం మరియు కిడ్స్ పాఠశాలలో పిల్లలకు మిఠాయిలు చాక్లెట్ లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం దేశంలోని నిరుపేదలు రైతులు యువత మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు దేశాన్ని కులమతాల పేరిట విడదీసే శక్తులను ఎదిరిస్తూ భారత్ ఐక్యతను బలోపేతం చేసేందుకు ఆయన చేపట్టిన "భారత్ జోడో యాత్ర" చారిత్రాత్మకమని ప్రశంసించారు ప్రజల గొంతుగా నిజాయితీకి ప్రతిరూపంగా నిలిచిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడి ప్రజా సంక్షేమ పాలనను తిరిగి దేశంలో తీసుకువస్తుందని కాంగ్రెస్ శ్రేణులు ధీమా వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ ఆరోగ్యంగా దీర్ఘాయుష్మంతులుగా ఉండి దేశానికి మరెన్నో సేవలు అందించాలని వేడుకల్లో పాల్గొన్న కార్యకర్తలు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో భద్రాచలం మార్కెట్ కమిటీ చైర్మన్ తెల్లం సీతమ్మ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పిలకా వెంకటరమణ రెడ్డి జిల్లా కార్యదర్శులు లంకా శ్రీనివాసరావు శీరపు అప్పల రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు వీరామాచినేని వినీల్ సర్పంచులు తెల్లం లలిత కట్టాం నాగరాజు సీనియర్ నాయకులు మోటుపల్లి నటరాజ స్వామి మట్ట శివాజీ తోటమళ్ళ సుధాకర్ జిల్లా మీడియా అండ్ కమ్యూనికేషన్ చైర్మన్ కనుబుద్ది దేవా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ వాసం రామ్ కుమార్ జీరి సత్యనారాయణ రెడ్డి గడ్డం బాలాజీ కెల్లా శేఖర్ లంకా ప్రసాద్ కట్టం కృష్ణ బొల్లి శేఖర్ వాసం వీరభద్రం దేగల రవి మున్నా స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు యూనిఫామ్ అందజేత

**దుమ్ముగూడెం ప్రభాతవార్త :** దుమ్ముగూడెం మండల పరిధిలోని పెద్ద నల్లబెల్లి పర్ణశాల అంగన్వాడీ కేంద్రంలో ప్రీస్కూల్ పిల్లలకు శుక్రవారం యూనిఫామ్ లు అందించారు స్థానిక సర్పంచ్ మడకం సారక్క సూపర్వైజర్ సుశీల అంగనవాడి టీచర్ల చేతుల మీదుగా పిల్లలకు యూనిఫామ్ ను అందించారు ఈ సందర్భంగా సూపర్వైజర్ సుశీల మాట్లాడుతూ అంగనవాడి కేంద్రంలో పిల్లలకు పోషక విలువల ఉన్న ఆహారాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఈ అవకాశాన్ని తల్లులు పిల్లలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు గజలక్ష్మి యమున పార్వతి పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఆర్ఎస్ ప్రవీణ్ పై సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు అర్థరహితం

బూర్గంపహాడ్, ప్రభాతవార్త:



సీఎం రేవంత్ రెడ్డి ఆరుట్ల ప్రభుత్వ పాఠశాల ప్రారంభోత్సవం సందర్భంగా మాట్లాడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై శ్రీ బాడీ షేమింగ్ చేస్తూ చదువుకున్న ఒకాయన గుండు కొట్టుకుంటే ఉన్న మతి పోయిందని హేళనగా మాట్లాడడం అనేది వారి అసహనాన్ని తెలియజేస్తోందని బిఆర్ఎస్ నాయకులు కే.వి రమణ విమర్శించారు . గురుకుల విద్యావ్యవస్థ నుండి పేద విద్యార్థులను ఎవరెస్ట్ శిఖరం ఎక్కించిన విద్యావేత్త , లక్షలాదిమంది పేద విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య ఉపాధి అవకాశాలు అందించడంలో కీలకపాత్ర పోషించారని దేశభద్రతలలో విశిష్ట సేవలు అందించిన ఐపీఎస్ అధికారి మాజీ ఎడిషనల్ డీజీపీ వీఆర్ఎస్ బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి డా. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పై సీఎం రేవంత్ రెడ్డి సంస్కారహీనంగా మాట్లాడడం సిగ్గుచేటని విమర్శిస్తూ తక్షణం ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకొని బహిరంగ క్షమాపణ చెప్పాలని పేర్కొంటూ వారి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. .

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- భద్రాచలాన్ని హరితవనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**

**- గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గం ఘనంగా ఎన్నిక**

భద్రాచలం,టౌన్ ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, పుణ్యక్షేత్రమైన భద్రాచలంను హరితవనంగా మార్చేందుకు ప్రతి పౌరుడు బాధ్యతగా పని చేయాలని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు అన్నారు. భద్రాచలంలో శుక్రవారం యువ నాయకత్వంతో ఏర్పడిన గ్రీన్ భద్రాద్రి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ భద్రాచలం పుణ్యక్షేత్రం మాత్రమే కాకుండా పచ్చదనానికి ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు. భద్రాచలాన్ని మరింత హరితవనంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న గ్రీన్ భద్రాద్రి సంస్థ 14వ నూతన కార్యవర్గాన్ని ఘనంగా ఎన్నుకుంది. సంస్థ అధ్యక్షుడిగా ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శిగా భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారిగా ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి ఎన్నికయ్యారు. అలాగే ఉపాధ్యక్షులుగా డాక్టర్ కృష్ణ ప్రసాద్, వీరయ్య, మహిళా విభాగం జాయింట్ కార్యదర్శిగా లక్ష్మీ సావిత్రి, పీఆర్ ఓగా సంపత్, లీగల్ అడ్వైజర్ గా రామరాజు తిరుమలరావు




నియమితులయ్యారు. హార్టికల్చర్ అడ్వైజర్లుగా లయన్స్ డాక్టర్ గొల్ల భూపతిరావు, కామిశెట్టి కృష్ణ (పార్క్ కృష్ణ) బాధ్యతలు స్వీకరించారు. అనంతరం నూతన అధ్యక్షుడు ఆర్. రామకృష్ణారెడ్డి, కార్యదర్శి భుక్యా రంజిత్ నాయక్, కోశాధికారి ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 202627 సంవత్సరాన్ని భద్రాచలం చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించుకునే విధంగా భారీ ఎత్తున వృక్షారోపణ కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో వేలాది మొక్కలు నాటి భద్రాచలాన్ని మరింత పచ్చదనంతో నింపేందుకు కృషి చేస్తామని చెప్పారు. చివరగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం సర్పంచ్ పూనెం కృష్ణదొర, పట్టణ ప్రముఖులు యోగి సూర్యనారాయణ, పాకాల దుర్గాప్రసాద్, భగవాన్ స్వీట్స్ అధినేత శంకర్, పల్లంటి దేశప్ప, క్రెస్ట్ రాజారెడ్డి, చిట్టి లలిత, డాక్టర్ గొల్ల భూపతిరావు, ఉమాశంకర్ నాయుడు, పార్క్ కృష్ణార్జునరావు, బొలిశెట్టి రంగారావు, చింతిరియాల రవికుమార్, పరమి సోమశేఖర్, సోమరౌతు శ్రీనివాసరావు, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## క్షుద్ర పూజలు, మూఢనమ్మకాలపై కఠిన చర్యలు..

**- అంధవిశ్వాసాలను నమ్మొద్దు: ఎస్ఐ మధు ప్రసాద్**

ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :



సమాజంలో ఇంకా ఉన్న మూఢనమ్మకాలు, క్షుద్ర పూజలు వంటి అంధవిశ్వాసాలను ప్రజలు నమ్మవద్దని ముల్కలపల్లి ఎస్ఐ మధు ప్రసాద్ పిలుపునిచ్చారు. ముల్కలపల్లి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమలాపురం గ్రామంలో "మూఢనమ్మకాల నిర్మూలన – క్షుద్ర పూజలపై అవగాహన" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధు ప్రసాద్ మాట్లాడుతూ, శాస్త్ర సాంకేతిక రంగం ఎంతో అభివృద్ధి చెందిన ఈ కాలంలో కూడా కొందరు కేటుగాళ్లు గుప్తనిధులు, క్షుద్ర పూజలు, చేతబడుల పేరుతో అమాయక ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజల భయాలను ఆసరాగా చేసుకుని డబ్బులు గుంజే వారిని, సమాజంలో భయాందోళనలు సృష్టించే వ్యక్తులను ఉపేక్షించబోమని, వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాల్లో ఎక్కడైనా నిమ్మకాయలు, కుంకుమ, పసుపు, కర్పూరం వంటి వస్తువులు కనిపించినా భయపడాల్సిన అవసరం లేదని, అవి కొందరు మోసగాళ్లు ప్రజలను భయపెట్టేందుకు చేసే చర్యలేనని స్పష్టం చేశారు. అనారోగ్య సమస్యలు వస్తే వైద్యులను సంప్రదించాలే తప్ప బాబాలు, తాంత్రికులను నమ్మి మోసపోవద్దని సూచించారు. గుప్తనిధుల తవ్వకాలు, అర్ధరాత్రి వేళల్లో అనుమానాస్పద పూజలు, చేతబడి పేరుతో వేధింపులు వంటి ఘటనలు ఎక్కడైనా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు సమాజాన్ని పట్టిపీడిస్తున్న అంధవిశ్వాసాల నిర్మూలనలో ప్రజలంతా పోలీసులకు సహకరించాలని ఎస్ఐ విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాపురం గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సర్పంచ్ వగ్గెల రాధ రూ.20 వేల విరాళాన్ని ప్రకటించారు. గ్రామ భద్రత కోసం ముందుకు వచ్చిన సర్పంచ్‌ను ఎస్ఐ మధు ప్రసాద్ అభినందించారు.

## న్యూడెమోక్రసీలో భారీ చేరికలు ..

**- మాస్ లైన్‌కు రాజీనామా చేసి మాతృ సంస్థ ఎర్రజెండా నీడకు చేరిన 35 కుటుంబాలు ..**

**- హక్కుల సాధనలో న్యూడెమోక్రసీ పాత్ర కీలకం..**

**- పార్టీ రాష్ట్ర నేత అవునూరి మధు పిలుపు**

ములకలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త :

మండల పరిధిలోని ముత్యాలంపాడు గ్రామంలో సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీకి చెందిన సుమారు 35 కుటుంబాలు ఆ పార్టీ సిద్ధాంతాలపై అసంతృప్తితో రాజీనామా చేసి, తమ మాతృ సంస్థ అయిన సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీలో చేరాయి. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ అవునూరి మధు వారికి ఎర్రజెండాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కుంజా కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో కామ్రేడ్ అవునూరి మధు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో నూతన ప్రజాస్వామ్య విప్లవం రావాలంటే అది కేవలం న్యూడెమోక్రసీ పార్టీతోనే సాధ్యమని, అందుకే వివిధ రాష్ట్రాల్లోని విప్లవ శ్రేణులు మన పార్టీ వైపు చూస్తున్నారని ఆయన అన్నారు. భూమి, భుక్తి, విముక్తి కోసం ఎంతోమంది అమరవీరులు తమ ప్రాణాలను అర్పించారని.. ఉన్నత చదువులు, ఆస్తులను వదిలి గిరిజనుల హక్కుల కోసం అడవిబాట పట్టి, పేదలకు భూములు పంచిపెట్టిన ఘన చరిత్ర తమ పార్టీదేనని గుర్తుచేశారు. ప్రస్తుత బూర్జువా రాజకీయ పార్టీలు ఆదివాసీల చేతిలో ఉన్న భూములను బలవంతంగా గుంజుకుంటున్నాయని మధు ఆరోపించారు. హరితహారం పేరుతో ఫారెస్ట్, రెవెన్యూ అధికారులు ఏజెన్సీ చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ గిరిజనులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తూ వారిపై




పెత్తనం చెలాయిస్తున్నారని మండిపడ్డారు. విప్లవ పార్టీలలో వస్తున్న చీలికల వల్లే ఇటువంటి అణచివేత సాధ్యమవుతోందని, ఇప్పటికైనా విభేదాలు పక్కనబెట్టి అందరూ ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. దేశంలో హిందుత్వ ఫాసిస్టు రాజకీయాలు ప్రబలుతున్న ఈ తరుణంలో ఎర్రజెండా పార్టీలన్నీ ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి ముందుగా ముత్యాలంపాడు గ్రామంలో పార్టీ శ్రేణులు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అమరవీరుల జెండాను కామ్రేడ్ ఈసం వెంకన్న ఆవిష్కరించగా, డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఉమర్ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ సంతాపం ప్రకటించారు. న్యూడెమోక్రసీ సిద్ధాంతాలకు ఆకర్షితులై పార్టీలో చేరిన వారిలో ఈసం వెంకన్న, పార్వతి, వెంకటలక్ష్మి, రామకృష్ణ, వెంకటరమణ, ఈసం రాఘవులు, చంటిబాబు, నాగేంద్ర, పున్నమ్మ, కుంజా సాగర్, మడివి సీతారాములు, మడకం భద్రయ్య, సురేష్, పుల్లారావు, మడివి తిరుపతిరావు, లక్ష్మి, మడివి లక్ష్మి, మడివి నాగలక్ష్మి, యువరాజు, మడివి హరినాథ్, ఈసం పొట్టి, ఊకే వెంకటరమణ, వెంకటేష్, బొర్రా సీతయ్య, కొండ్రు సుజాత, మిడియం రాజేష్, మిడియం కమల తదితర 35 కుటుంబాల వారు ఉన్నారు. వీరంతా నూతన ప్రజాస్వామిక విప్లవం కోసం పార్టీలోనే కొనసాగుతామని ప్రకటించారు. ఈ బహిరంగ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి ఎస్కె ఉమర్, డివిజన్ నాయకులు ఇంటిక లక్ష్మి, నవాబ్ ఆదినారాయణ, రాఘవులు, మడివి చంద్రం, సురేష్ , బత్తి నాగరాజు, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బస్సు పాస్‌ల కోసం దరఖాస్తుల ఆహ్వానం...

కొత్తగూడెం టౌన్, జూన్ 19 (ప్రభాతవార్త): నూతన బస్సు పాస్ మంజూరు ప్రక్రియలో భాగంగా, మీడియా మిత్రులు తమకు మంజూరైన అక్రిడిటేషన్ కార్డు కేటగిరీకి అనుగుణంగా మాత్రమే బస్సు పాస్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని డీపీఆర్ఓ కోరారు. మండల అక్రిడిటేషన్ కార్డు కలిగిన వారు జిల్లా బస్సు పాస్ కొరకు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, జిల్లా అక్రిడిటేషన్ కార్డు కలిగిన వారు జిల్లా, రాష్ట్ర బస్సు పాస్‌ల కొరకు దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. కొంతమంది మీడియా మిత్రులు తమ అక్రిడిటేషన్ కార్డు అర్హతకు మించి బస్సు పాస్‌ల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గమనించబడిందని, అటువంటి దరఖాస్తులు తిరస్కరించబడతాయని, కావున దయచేసి నిబంధనలకు అనుగుణంగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

## ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త:

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని, పట్టణాలలో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ విభాగాలుగా సమాచారాన్ని విభజించి సవరణ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు సమావేశాలు నిర్వహించి సంబంధిత ఫోటోలు, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారాలు స్థానిక భాషలో ముద్రించబడతాయని, బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని, మ్యాపింగ్ చేయబడని ఓటర్ల వివరాలను అప్డేట్ ఆప్షన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక




సమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణ కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై జిల్లాలో బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ప్రచార సామాగ్రి, బూత్ స్థాయి అధికారుల కిట్లు చేరినట్లు అన్నారు. ఎన్యూమరేషన్ ఫారాల పూర్తి, ఏ ఏ ధృవీకరణలు తీసుకోవాలో బూత్ స్థాయి అధికారులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం ఏ. రాజు, డిటి అన్సారీ, ఎన్నికల విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల్లారా తస్మాత్ జాగ్రత్త..!

- సింగరేణిని దోపిడీ చేసినవారు
- వేషాలు మార్చుకుని వస్తున్నారు
- ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ కార్మిక సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలం
- ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ నాయక్

**కొత్తగూడెం, జూన్ 19 ప్రభాతవార్త:**

స్థానిక కొత్తగూడెం కార్పొరేట్ లోని బీఎంఎస్ భవన్‌లో సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ కార్పొరేట్, కొత్తగూడెం ఏరియాల ముఖ్య కార్యకర్తల సమావేశం యూనియన్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎ. వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సమావేశంలో ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి. మాధవ నాయక్ మాట్లాడుతూ... గతంలో సింగరేణి నియామకాలలో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్నవారు, సింగరేణిలో ఇతర అనేక అక్రమాలకు పాల్పడినవారు, తాడిచెర్ల బొగ్గు గనులు సింగరేణికి దక్కకుండా ప్రైవేటీకరణకు అప్పగించినవారు, కోయగూడెం, జేవీఆర్ ఓసీపీలను సింగరేణికి దక్కకుండా చేసి తమ రాజకీయ పార్టీకి అనుబంధంగా ఉన్న ఆర్థిక ప్రయోజన వర్గాలకు వేలం ద్వారా అప్పగించేలా వ్యవహరించినవారు, అలాగే సింగరేణికి ట్రాన్స్‌కో, జన్కో సంస్థల నుంచి రావాల్సిన సుమారు రూ.53 వేల కోట్ల బకాయిల సమస్య తీవ్రతరమవడానికి కారణమైనవారు నేడు కొత్త వేషాలతో కార్మికుల ముందుకు వస్తున్నారని విమర్శించారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘానికి గౌరవ అధ్యక్షురాలిగా వ్యవహరించిన నాయకురాలు నేడు మరో కార్మిక సంఘంతో కలిసి కార్మికులను మభ్యపెట్టేందుకు కుట్రపూరితంగా ముందుకు వస్తున్నారని ఆయన ఆరోపించారు. గతంలో సింగరేణి ప్రయోజనాలను దెబ్బతీసినవారే నేడు కార్మికుల హితైషులమని చెప్పుకోవడం ఆశ్చర్యకరమని అన్నారు. ఒకవైపు జెండాలు మార్చుకుని అమాయకపు మాటలు చెబుతూ కార్మికులను మోసం చేసే ప్రయత్నం జరుగుతుండగా, మరోవైపు సాంకేతిక బొగ్గు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో లెక్కింపుల్లో జరిగిన తప్పిదాలను కుంభకోణాలుగా చిత్రీకరిస్తూ సింగరేణిలో మళ్లీ పట్టు సాధించేందుకు బీఆర్ఎస్ రాజకీయ పార్టీ కుట్రలు పన్నుతున్నదని ఆయన ఆరోపించారు. కార్మిక సంఘాల నాయకుల ముసుగులో తిరుగుతున్న ఈ వ్యక్తులు మరోసారి కార్మికులను మోసం చేసి సింగరేణిని తీవ్ర సంక్షోభంలోకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని పేర్కొన్నారు. సింగరేణి కార్మికులు, వారి కుటుంబాల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని,



కార్మిక సంక్షేమాన్ని పరమావధిగా, పరిశ్రమ ప్రగతిని ఎజెండాగా, దేశాభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని పోరాటం చేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్ (బీఎంఎస్)కు మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఉందని విజ్ఞప్తి చేశారు. గత ఎన్నికల్లో గుర్తింపు పొందిన ఏఐటీయూసీ, ఐఎన్‌టీయూసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. ముఖ్యంగా మెడికల్ బోర్డుల నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం కొనసాగుతోందని, మెడికల్‌గా అన్‌ఫిట్ అయిన కార్మికుల వారసులకు రావాల్సిన ఉద్యోగాల విషయంలో సంవత్సరాల తరబడి జాప్యం జరుగుతోందని అన్నారు. ఈ కారణంగా అనేక కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. అదే సమయంలో వారసత్వ ఉద్యోగాల నియామక ప్రక్రియను రాజకీయ ప్రచార కార్యక్రమాలుగా మార్చి, కొత్తగా ఉద్యోగాలు కల్పించినట్లుగా ప్రజల్లో భ్రమలు కలిగించడం సరికాదన్నారు. ఇలాంటి కార్యక్రమాల కోసం లక్షల రూపాయలు సింగరేణి ఖర్చు చేయడం, కార్మికులను రాజకీయ సభలకు తరలించడం వంటి చర్యలు సంస్థపై అదనపు ఆర్థిక భారం మోపుతున్నాయని తెలిపారు. యాజమాన్యం రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా, సంస్థ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అనవసర ఖర్చులను నివారించాలని బీఎంఎస్ డిమాండ్ చేస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం సింగరేణి కార్మికులకు అత్యవసరంగా కావలసింది 12వ వేతన ఒప్పందం కోసం జేబీసీసీఐ కమిటీని వెంటనే ఏర్పాటు చేయడమేనని పేర్కొన్నారు. ఈ డిమాండ్ సాధన కోసం దేశవ్యాప్తంగా పోరాటం చేస్తున్న భారతీయ మజ్దూర్ సంఘ్‌కు కార్మికుల్లో పెరుగుతున్న ఆదరణను చూసి కొందరు వేషాలు మార్చుకుని వస్తున్నారని, అలాగే గతంలో కార్మికుల విశ్వాసాన్ని నిలబెట్టుకోలేకపోయిన సంఘాల అసమర్థతను కార్మికులు గుర్తించాలని బీఎంఎస్ విజ్ఞప్తి చేసింది. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరీ జీవీ కృష్ణారెడ్డి, చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ టీఎస్ పవన్ కుమార్, కార్పొరేట్ ఉపాధ్యక్షులు బి. రాంసింగ్, కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు మొగిలిపాక రవి, ఏరియా కార్యదర్శి కాసర్ల మోహన్, యూనియన్ నాయకులు ఎం శ్రీనివాస్, అశోక్, బాలకృష్ణ, నరేష్, ఉదయ్, చంద్రశేఖర్, భీమా, వడ్డీకాసు, ఆత్రేయ, సుధాకర్, రాజేష్, సంగం చందర్, రాజమౌళి, నాగేశ్వరరావు, శేఖర్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లు ఫేజ్-II హౌస్ వెరిఫికేషన్‌పై అధికారులతో సమీక్ష సమావేశం

**పాల్వంచ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త :**

పాల్వంచ మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో చేపట్టనున్న ఇందిరమ్మ ఇండ్లు ఫేజ్-II హౌస్ వెరిఫికేషన్ కార్యక్రమంపై శుక్రవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పంచాయతీ రాజ్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, పశుసంవర్ధక శాఖ, వ్యవసాయ శాఖ అధికారులతో పాటు హౌసింగ్ విభాగం అధికారులు హాజరయ్యారు. సమావేశంలో మండల పంచాయతీ అధికారి షేక్ షాబ్నా మాట్లాడుతూ, హౌసింగ్ యాప్ ద్వారా ఇంటి ధృవీకరణ ప్రక్రియను ఎలా నిర్వహించాలో అధికారులకు సవివరంగా వివరించారు. వెరిఫికేషన్ సమయంలో లబ్ధిదారుల



వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఖచ్చితమైన సమాచారాన్ని యాప్‌లో నమోదు చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు పథకం ప్రయోజనాలు సకాలంలో అందేలా అధికారులు సమన్వయంతో పనిచేసి వెరిఫికేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో హౌసింగ్ ఏఈ జే.పుష్పలత, రమేష్‌తో పాటు మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకం

**పాల్వంచ టౌన్, జూన్ 19, ప్రభాతవార్త:**

శ్రీ కనకదుర్గ దేవస్థానం (పెద్దమ్మగుడి)లో శుక్రవారం అమ్మవారికి పంచామృతాభిషేకం వైభవంగా నిర్వహించారు .దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎ. విజయ్‌కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ముందుగా మేళతాళాల నడుమ దేవస్థాన అర్చకులు, భక్తులు అమ్మవారి జన్మస్థలం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి



పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు సమర్పించారు. అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటుకు పంచామృతాలతో అభిషేకం నిర్వహించారు. అభిషేకానంతరం పంచహారతులు, నివేదన, నీరాజనం, మంత్రపుష్పం తదితర విశేష పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, దేవస్థాన సిబ్బంది పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలను పొందారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసించాలి

– జూలూరుపాడు ఎస్సై జీనత్ కుమార్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 19 :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు జిల్లా నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ సబ్స్టాన్సెస్ ( ఎన్ డి పి ఎస్ ) డాగ్ స్క్వాడ్‌తో కలిసి ఎస్సై జీనత్ కుమార్ ఆధ్వర్యంలో పాఠశాల జోన్ ప్రాంతాల సమీపంలో పాన్ షాపులను శుక్రవారం తనిఖీ చేశారు. జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల నివారణ మరియు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు ప్రాథమిక దశనుంచే క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్యసించి లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. విద్యార్థులకు గంజాయి, మాదక ద్రవ్యాల దుష్ప్రభావాలు మరియు పోక్సో చట్టం గురించి అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన అవసరం, పిల్లల భద్రత కోసం రూపొందించిన చట్టాల యొక్క ముఖ్య ఉద్దేశాలు, హక్కులు మరియు రక్షణ గురించి విద్యార్థులకు వివరించారు. మంచి స్నేహాలను ఎంచుకొని క్రమశిక్షణతో చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. విద్యార్థులు మంచి ప్రవర్తనతో ఉన్నత స్థానాలకు ఎదిగి తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.




**పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మీదేవిపల్లి, చంద్రుగొండ**

## ధాన్యం సేకరణలో తెలంగాణా రాష్ట్రం దేశంలోనే టాప్

- డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ టౌన్, జూన్ 19 ప్రభాతవార్త:** వేసవిలో వరి ధాన్యం సేకరణలో తెలంగాణా రాష్ట్రం భారతదేశంలోనే మొదటిదిగా నిలిచిందని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారతదేశపు అన్నపూర్ణగా మన తెలంగాణా రాష్ట్రం మరొకసారి రుజువు చేసిందని అన్నారు. ..ధన్యం సేకరణలో 202526 ఆర్థిక సంవత్సరంలో 150 లక్షల టన్నుల వరి కొనుగోలు చేసి రికార్డు సాధించిందన్నారు. రాష్ట్రంలో మొత్తం 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, సుమారు 27 లక్షల మంది రైతుల ద్వారా వారి ఖాతాల్లో 35,537 కోట్ల రూపాయలు జమ చేసిందని అన్నారు. వరి కొనుగోలు నుండి రవాణా, నిల్వ, మిల్లింగ్, చెల్లింపుల విషయాల్లో ప్రతి దశలో సమన్వయంతో అధికారులు పని చేసి శరవేగగంగా కేవలం 4872 గంటల్లోనే రైతులకు తమ పంటకు తగిన విలువను పొందేలా కృషి చేశారన్నారు. తెలంగాణా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు సంక్షేమంపై అత్యంత చిత్తశుద్ధి ఉందని, రైతులు సంతోషంగా వుంటేనే తెలంగాణా రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రజలు తెలంగాణాలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కొత్వాల కోరారు.

## విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

- సివిల్ సప్లై డిప్యూటీ మేనేజర్ ప్రసాద్

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 19:**



ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని సివిల్ సప్లై డిప్యూటీ మేనేజర్ ప్రసాద్ సూచించారు. జూలూరుపాడు ఉన్నత పాఠశాల, పడమట నర్సాపురం గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల, కొమ్ముగూడెంలోని చౌక దుకాణాన్ని శుక్రవారం సందర్శించారు. పాఠశాలల్లో ఉన్న బియ్యం నిల్వలను, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. గాలి, వెలుతురు సక్రమంగా ఉండే గదుల్లో బియ్యం, సరుకులను నిల్వ చేసుకోవాలని సూచించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజన పదార్థాలను తనిఖీ చేశారు. నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. అదేవిధంగా తరగతి గదుల్లోకి వెళ్లి పాఠశాలలో అందిస్తున్న భోజన నాణ్యత గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలతో పాఠశాలలను సందర్శించి బియ్యం నిల్వలను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. భద్రాద్రి జిల్లాలో జూలూరుపాడు, సుజాతనగర్ మండలాల్లో పాఠశాలల్లో తనిఖీ చేసినట్లు తెలిపారు. బియ్యం పురుగులు పట్టకుండా చూసుకోవాలని అన్నారు. పాఠశాలలు పునర్ప్రారంభం కావడంతో త్వరలోనే బియ్యాన్ని పంపిణీ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వానికి నివేదికను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఎంఫోర్స్మెంట్ ఏఎస్ఐ వెంకటకృష్ణ, సివిల్ సప్లై ఆర్ఐ నెక్కిలి వెంకటేశ్వర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీనరసయ్య, సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



**మధిర జూన్ 19 ప్రభాతవార్త:**

కాంగ్రెస్ పార్టీ ఏఐసిసి ముఖ్య నేత పార్లమెంటరీ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ శ్రేణులు నిర్వహించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయం కేశవ్ భవన్ లో నిర్వహించిన కార్యక్రమంలో మండల పట్టణ కమిటీ అధ్యక్షులు పారుపల్లి విజయ్ కుమార్ తలుపుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత తో పాటు కల్లూరు ప్రజాప్రతినిధులు పార్టీ జిల్లా నాయకులు పాల్గొన్నారు. జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు అనంతరం జరిగిన కార్యక్రమంలో చైర్పర్సన్ తో పాటు నాయకులు మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి పునర్జీవం కల్పించాలంటే దేశానికి రాహుల్ గాంధీ లాంటి యువ నాయకుడు ప్రధానిగా నిలవాల్సిన అవసరం ఉన్నదని ఎందుకు ఇందుకు ప్రతి ఒక్క కాంగ్రెస్ కార్యకర్త రాబోయే ఎన్నికల్లో రాహుల్ ఉన్న ప్రధానిగా చేసేందుకు కంకణ బద్ధులై పనిచేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నదని రాబోయే ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ కోనధని కుమార్ జిల్లా బాధ్యులు కర్నాటి రామారావు మిర్యాల రమణ గుప్తా వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి మున్సిపల్ కౌన్సిలర్లు పలు గ్రామాల సర్పంచులు నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీలో పారిశుద్ధ్య పనులు వేగవంతం..

## - నూతన జెసిబి వాహనాన్ని ప్రారంభించిన చైర్పర్సన్



**మధిర, జూన్ 19 ప్రభాతవార్త:**

నియోజకవర్గ కేంద్రంగా ఉన్న మధిర పట్టణాన్ని స్వచ్ఛ మధిరగా తీర్చిదిద్దే చర్యలు భాగంగా పారిశుద్ధ్య పనులను చేపడుతున్నామని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత రామనాథం తెలిపారు. శుక్రవారం మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో నూతనంగా కొనుగోలు చేసిన జెసిబి వాహనాన్ని వైస్ చైర్పర్సన్ కోనదని కుమార్, కమిషనర్ సామ్యూల్ బెనిడిక్ట్ ఇజ్రాయిల్ పాల్ పాలకవర్గ సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగర అభివృద్ధి పథకంలో భాగంగా మున్సిపాలిటీకి నూతనంగా జేసీబీ వాహనాన్ని మంజూరు చేయడం పట్ల డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపింది. పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణ, డ్రైనేజీల పూడికతీత, రహదారుల మరమ్మతులు మరియు ఇతర అత్యవసర అభివృద్ధి పనులను మరింత వేగవంతం చేసేందుకు ఈ నూతన జేసీబీ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు మున్సిపల్ వాహన శ్రేణినిఆధునీకరిస్తున్నామని, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కౌన్సిల్ అధికారులు సమన్వయంతో కృషి చేస్తున్నామని అన్నారు. ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న ఈ అభివృద్ధి పనులకు పట్టణ ప్రజలు, వార్డు కౌన్సిలర్లు పూర్తి సహకారం అందించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో 22 వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు రంగా శ్రీనివాసరావు దోర్నాల రవి సామినేని రామనాథం పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలనే విక్రయించాలి

## - దుకాణాల్లో తనిఖీలు నిర్వహించిన ఎస్పై ఏవో



**మధిర జూన్ 19 ప్రభాతవార్త:**

రైతాంగానికి నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాలని నకిలీ విత్తనాల జాడ కనిపిస్తే చట్టపరిధిలో కఠిన శిక్షలు అమలు చేస్తామని ఎస్పై విశ్వతేజ వ్యవసాయ శాఖ ఏవో తెలిపారు. మధిర మండల పరిధిలోని వాళ్ల గ్రామాలలో పట్టణ పరిధిలో కొనసాగుతున్న పలు విత్తన విక్రయ దుకాణాలను వారు శుక్రవారం తనిఖీలు చేశారు. దుకాణాలలో విత్తనాల నిల్వ విక్రయాల కు సంబంధించి రికార్డులను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా దుకాణ యజమానులతోవారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను పురుగుమందులను ఎరువులను విక్రయించాలని నకిలీ విత్తనాల విషయంలో ఎటువంటి రాజీ ఉండరాదని తెలిపారు. రైతులు కూడా వ్యవసాయ శాఖ నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా విత్తన కంపెనీల నుంచి అందుబాటులో ఉన్న విత్తనాలను మాత్రమే కొనుగోలు చేయాలని కోరారు. ప్రతి కొనుగోలుకు సంబంధించి దుకాణదారుడు నుండి తప్పనిసరిగా కొనుగోలుకు సంబంధించిన రసీదులు తీసుకోవాలని కోరారు.

# అభివృద్ధి పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్ శ్రీజ

## - మధిర ఏరియా ఆసుపత్రిలో తనిఖీలు

**మధిర జూన్ 19 ప్రభాతవార్త :**



మధిర మున్సిపాలిటీ పరిధిలో కోట్ల రూపాయలతో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల పురోగతిని శుక్రవారం అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రధానంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను పలు ప్రాంతాలలో పరిశీలించిన ఆమె లోతట్టు ప్రాంతాలలో రానున్న వర్షాకాలంలో ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆమె అధికారులను గుత్తేదారులను ఆదేశించారు. అలాగే పట్టణంలో పర్యావరణ పరిశుభ్రతపై నిర్వహిస్తున్న పనులను ఆమె పరిశీలించారు.

## - ఏరియా ఆసుపత్రిని తనిఖీ

అనంతరం అదనపు కలెక్టర్ మధిర ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలో ఓపి విభాగం వార్డులు ల్యాబ్ ఇతర అత్యవసర విభాగాలను ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవి కుమార్, వైద్య బృందం తో కలిసి పరిశీలించారు. ఆస్పత్రిలో ఇన్ పేషెంట్ రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో ల్యాబ్ విభాగం ఇతర అత్యవసర విభాగాలలో అవసరమైన మౌలిక సదుపాయాలు మెటీరియల్ కొనుగోలుకు సంబంధించి తక్షణమే అవసరమైన చర్యలు చేపడతామని ఆమె వైద్యాధికారికి తెలిపారు.

# బాలికల వసతి గృహాన్ని సందర్శించిన ఎంపీఓ



**పెనుబల్లి, జూన్ 19, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని లంకపల్లి బాపు జ్యోతిరావు పూలే బాలికల వసతి గృహాన్ని శుక్రవారం ఎంపీఓ పి. వీరస్వామి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలసి భోజనాలు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల ప్రారంభంలో నూతనంగా వసతి గృహానికి వచ్చిన విద్యార్థులను ఇక్కడ వసతులు భోజనం ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులందరూ విద్యపై దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న నిత్యవసర వస్తువులు సరుకులు, రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపివో వీరాస్వామి, హాస్టల్ నిర్వాహకురాలు, బయన్న గూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.




# శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను రోడ్డు రోలర్ కింద వేసి ధ్వంసం: ట్రాఫిక్ ఇన్స్పెక్టర్

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త:**




నిబంధనలకు విరుద్ధంగా మార్పులు చేసి విపరీతమైన శబ్ద కాలుష్యం సృష్టించే బుల్లెట్ సైలెన్సర్లను పోలీస్ హెడ్ క్వాటర్స్ లో రోడ్డుపై పరిచి రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయడం జరిగిందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ తెలిపారు. బైక్‌ల విషయంలో స్టైల్ కోసం కొంత మంది యువకులు,ఆకతాయిలు తమ బైకులకు శబ్దం ఎక్కువగా వచ్చే సైలెన్సర్లను అమర్చుకుంటూ... ఆ సైలెన్సర్ల అర్థాన్నే మార్చేస్తున్నారని అన్నారు. ఇంకొంత మందైతే.. ఆ సైలెన్సర్లకు రంధ్రాలు చేసి మరీ సౌండ్ వచ్చేలా చేస్తున్నారని, అది ధాం.. ధాం.. అంటూ పెద్దగా సౌండ్ చేసుకుంటూ పోతే వారికి అదో రకమైన పైశాచిక ఆనందం మన్నారు. సైలెంట్‌గా పోయేవాళ్లు.. ఆ సైలెన్సర్ల నుంచి వచ్చే శబ్దాలు విని భయపడుతున్నారని అన్నారు. వయసు పైబడిన వారు, గుండె జబ్బులు ఉన్నవారికైతే గుండె ఆగినంత పనౌతుందని అనేక ఫిర్యాదు వచ్చాయని, ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు పర్యవేక్షణలో నగరంలో సైలెన్సర్లపై కొరడా ఝుళిపించామన్నారు. నిబంధనలకు విరుద్ధంగా బైక్‌లకు పెద్దగా శబ్దం వచ్చేలా అమర్చిన సైలెన్సర్లను గుర్తించామన్నారు. అధికంగా శబ్దం చేస్తున్న 1650 బైకులను గుర్తించి వాటి సైలెన్సర్లను తీయించి, రోడ్డుపై ఇలా పేర్చించి.. రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేయించామన్నారు. యువత ఎక్కువగా తమ బుల్లెట్ వాహనాలకు అధిక మోతాదులో శబ్దం వచ్చే సైలెన్సర్లను వాడుతున్నారని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పిల్లలకు కౌన్సెలింగ్ ఇవ్వాలని తల్లిదండ్రులకు సూచించారు. ఇకపై వాహనాలకు అధిక శబ్దం చేసే హారన్లపైనా దృష్టి సారిస్తామని ఆయన చెప్పరు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**ప్రభాతవార్త గాంధీ చౌక్ జూన్ 19:** శుక్రవారం నాడు ఏ ఐ సీ సీ అగ్రనేత పార్లమెంటు లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ జన్మదినం పురస్కరించుకొని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరావు క్యాంపు కార్యాలయం నందు ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగర్ల దీపక్ చౌదరి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు అనంతరం నాయకుల సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరిస్తున్న పలు ప్రజా వ్యతిరేక విధానాలతో పోరాటం చేస్తున్న ఏకైక నాయకుడు రాహుల్ గాంధీ అని కొనియాడారు అడుగున కేంద్ర ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు గురిచేసిన వెనకడుగు వేయకుండా ప్రజా వానిని వినిపించటం జరుగుతుందన్నారు రాహుల్ గాంధీ దేశానికి కాబోయే ప్రధాని అని ఆయన నాయకత్వంలో దేశం అభివృద్ధి దిశగా పయనించేందుకు సిద్ధంగా ఉందని నేతలు పునరుద్ఘాటించారు. ఆ భగవంతుడు ఆయనకు మంచి ఆయురారోగ్య, ఐశ్వర్యం ఇవ్వాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలనలో అనేక సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అందిస్తున్నారని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో ఖమ్మం నగరం అత్యంత అందమైన, ఆనందమైన ఖమ్మం గా మారుతుందని ఖమ్మం అభివృద్ధిలో అలుపు లేకుండా తుమ్మల శ్రమిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, సుధా చైర్మన్ పువ్వాడ దుర్గాప్రసాద్, ఖమ్మం అర్బన్ డిసిసి అధ్యక్షులు నాగళ్ళ దీపక్ చౌదరి, ఖమ్మం వ్యవసాయ కమిటీ చైర్మన్ యార్లగడ్డ హనుమంతరావు, మాజీ మేయర్ పునుకొల్లు నీరజ, నగర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మరియు మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూరపాటి హాస్పిటల్‌లో బాలుడికి బ్రెయిన్ ట్యూమర్ సర్జరీ సక్సెస్...

**- కేవలం రూ.7 లక్షల అతి తక్కువ ఖర్చుతో ఆపరేషన్**

**- మానవత్వం చాటుకున్న చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్**

**- ఆపరేషన్ జరిగిన 72 గంటల్లోనే నడిచిన చిన్నారి ఆషీర్**

ఖమ్మం వైద్య విభాగం, జూన్ 19 (ప్రభాతవార్త):





మేమున్నామంటూ ఖమ్మంలోని ప్రముఖ కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మరోసారి మానవత్వాన్ని చాటుకుంది. హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఏడు లక్షల రూపాయల వరకు ఖర్చుయ్యే సంక్లిష్టమైన బ్రెయిన్ ట్యూమర్ శస్త్రచికిత్సను, అత్యంత తక్కువ ఖర్చుతోనే విజయవంతంగా పూర్తి చేసి ఆ చిన్నారికి పునర్జన్మ ప్రసాదించింది.

**- ఫిట్స్‌తో చేరిక... పరీక్షల్లో ట్యూమర్ గుర్తింపు**

ఖమ్మం జిల్లా తల్లంపాడు గ్రామానికి చెందిన జి.ఆషీర్ అనే బాలుడు తీవ్ర అనారోగ్యంతో ఈ నెల 12వ తేదీన కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో చేరాడు. బాలుడికి వరుసగా ఫిట్స్ వస్తుండటంతో వైద్యులు వెంటనే అప్రమత్తమై సిటీ స్కాన్ నిర్వహించారు. ప్రాథమికంగా బ్రెయిన్ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించిన డాక్టర్లు, మరింత లోతుగా పరిశీలించేందుకు ఎంఆర్ఐ స్కాన్ చేయించారు. ఇందులో బాలుడి మెదడు లోపలి భాగంలో ట్యూమర్ (డి ఎన్ ఈ టి ) ఉన్నట్లు నిర్ధారణ అయింది.



**- రూ.7 లక్షలు అవుతుందనడంతో దిక్కుతోచని స్థితిలో...**

ఈ ఆపరేషన్ చేయడానికి హైదరాబాద్‌లో రూ. 7 లక్షల వరకు ఖర్చవుతుందని తెలియడంతో, అంత స్తోమత లేని బాలుడి తల్లిదండ్రులు చేతులెత్తేశారు. చివరకు దిక్కుతోచని స్థితిలో కూరపాటి చిల్డ్రన్ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్‌ను ఆశ్రయించి తమ ఆవేదనను వెలిబుచ్చారు . బాధిత కుటుంబ పరిస్థితిని చూసి చలించిపోయిన డాక్టర్ ప్రదీప్ కుమార్ లాభాపేక్ష పక్కన పెట్టి, అత్యంత తక్కువ ఖర్చుతో ఇక్కడే సర్జరీ చేపించాలని నిర్ణయించారు.

**- రంగంలోకి నిపుణుల బృందం**

ఈ నెల 14వ తేదీన డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ పర్యవేక్షణలో నిపుణులైన వైద్య బృందం రంగంలోకి దిగింది. ప్రముఖ పీడియాట్రిక్ న్యూరో సర్జన్ డాక్టర్ తరంగ్ వోరా, అనస్తీసియా నిపుణులు డాక్టర్ రవి కుసుమరాజు, చిన్నపిల్లల వైద్యనిపుణులు డాక్టర్ బ్రహ్మ కుమార్, ఓటి టెక్నీషియన్స్ రవి, అభిరామ్‌లు కలిసి అత్యంత సంక్లిష్టమైన ఈ శస్త్రచికిత్సను విజయవంతంగా పూర్తి చేసి ట్యూమర్‌ను తొలగించారు. అద్భుతమైన ఈ సర్జరీ ముగిసిన కేవలం 72 గంటల్లోనే బాలుడు పూర్తి కోలుకుని నడవడం విశేషం. ప్రస్తుతం బాలుడు పూర్తి ఆరోగ్యంగా ఉన్నాడని హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అరుదైన సర్జరీని సక్సెస్ చేసిన వైద్య బృందాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

# శ్వాసకోశ,గుండె వైఫల్యానికి ఎక్మో పద్ధతిలో వైద్య సదుపాయం

**- ఎక్మో ద్వారా వందల కేసులు పరిష్కారం**

**- సోమాజిగూడ యశోద హాస్పిటల్ డాక్టర్ వై.సూర్యప్రకాష్**

ఖమ్మం వైద్య విభాగం,జూన్19(ప్రభాతవార్త):

హైదరాబాద్ నగరం సోమాజిగూడ యశోద హాస్పిటల్ లో శ్వాస కోశ, గుండె వైఫల్యంతో బాధపడుతున్న వారికి ఎక్మో అత్యాధునిక వైద్య పద్ధతి పరిష్కారమని, ఇప్పటివరకు వందల కేసులు పరిష్కారం చేశామని యశోద హాస్పిటల్ క్రిటికల్ కేక్ సీనియర్ డాక్టర్ వై సూర్యప్రకాష్ అన్నారు.శుక్రవారం ఖమ్మం యశోద మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ వై.సూర్య ప్రకాష్ మాట్లాడుతూ... సాధారణ చికిత్సలు సరిపోని పరిస్థితులలో ప్రాణాలను కాపాడటంలో అధునాతన క్రిటికల్ కేర్ విధానాలలో ఎక్మో ఒకటి.శ్వాసకోశ లేదా గుండె వైఫల్యంతో బాధపడుతున్న పేషేంట్లకు ఎక్స్ట్రా కార్పోరియల్ మెంబ్రేన్ ఆక్సిజనేషన్ లాంటి సాంకేతికతలు ప్రాణాలను నిలబెట్టే పరిష్కారాలుగా మారాయి అని కృత్రిమ గుండె,ఊపిరితిత్తుల లాగా పనిచేస్తూ ఎక్మో శరీరంలోని ముఖ్యమైన అవయవాల పనితీరుకు మద్దతు ఇస్తుంది , తద్వారా పేషేంట్ శరీరం కోలుకోవడానికి తగిన సమయం లభిస్తుందని అలాగే,పారాక్వాట్ విషప్రభావం,డ్రగ్ ఓవర్డోస్ వంటి తీవ్రమైన విషప్రభావాల కేసులను నిర్వహించడంలో ప్రత్యేక డయాలసిస్ మరియు ఎక్మో థెరపీలు ఎంతో ఉపయోగపడుతున్నాయి అని అన్నారు.ఒకప్పుడు ఇలాంటి పరిస్థితుల్లో



ప్రాణాపాయం ఎక్కువగా ఉండేదని గత దశాబ్ద కాలంలో క్రిటికల్ కేర్ వైద్యరంగంలో సాధించిన అద్భుతమైన ప్రగతి ఈ అత్యాధునిక విధానాలని ఇవి ప్రాణాంతక పరిస్థితుల నుంచి బయటపడేలా పనిచేస్తున్నాయని తెలిపారు.యశోద ఆసుపత్రి అధునాతన క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు,మల్టీడిసిప్లినరీ నిపుణులు,ఎవిడెన్స్ బేస్డ్ ట్రీట్మెంట్ ప్రోటోకాల్స్ లో ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే ఉందని ఐసీయూ అవేర్నెస్ వంటి కార్యక్రమాల ద్వారా ఆధునిక ఇంటెన్సివ్ కేర్ ప్రాణాలను ఎలా కాపాడుతుందని మరియు రోగులు కోలుకోవడంలో ఇది పోషించే కీలక పాత్ర గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి ఈ సమావేశం ఏర్పాటు చేసామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీధర్ రావు,పరమేశ్,నాగార్జున , బాలకృష్ణ పాల్గొన్నారు.

# ముస్తఫానగర్ 23వ డివిజన్‌లో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

ఖమ్మం టౌన్ జూన్ 19,ప్రభాతవార్త :

భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత శ్రీ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఖమ్మం నగరంలోని 23వ డివిజన్ పరిధిలోని స్థానిక ముస్తఫా నగర్ సెంటర్‌లో ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ ఖమ్మం అర్బన్ జిల్లా అధ్యక్షులు శ్రీ నాగండ్ల దీపక్ చౌదరి ముఖ్య అతిథిగా హాజరై కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు..అనంతరం రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు బాధ్యతను చాటుతూ, స్థానిక ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ, దేశ ప్రజలు రాబోయే రోజుల్లో శ్రీ రాహుల్ గాంధీని భారతదేశ ప్రధానమంత్రిగా చూడాలని ఆకాంక్షిస్తున్నారని పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, ప్రజల సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ప్రధాన



లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు వడ్డెబోయిన నరసింహారావు, 23వ డివిజన్ అధ్యక్షులు మహమూద్, సయ్యద్. మెహరాజుద్దీన్ ఖాదర్ బాబా, తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలు పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి...

**- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**- వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి**

**ఖమ్మం వైద్య విభాగం,జూన్19(ప్రభాతవార్త):** ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించిందని, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే ప్రతి రోగికి సత్వర మెరుగైన సేవలు అందేలా వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.పాలేరు నియోజకవర్గంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, కాన్పుల అపరేషన్ ధియేటర్, ప్రసుతి వార్డు, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. ఔషధ నిల్వల గదిని పరిశీలించి అవసరమైన మందులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. రోగులకు అత్యవసర మందుల నిల్వలు, చికిత్స విధానంలో ఏలాంటి ఆలస్యం లేకుండా వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ... వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. తిరుమలాయపాలెం ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని, ఆశా కార్యకర్తలతో సమన్వయం చేసుకుంటూ గర్భిణీ మహిళలను ఎప్పటికప్పుడు ఫాలోఅప్ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో ఉన్న వసతులను వినియోగించుకుంటూ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆ దిశగా వైద్య అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అనంతరం తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో నూతనంగా 26 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్మాణాలకు ఉపయోగించే కాంక్రీట్, సిమెంట్, ఐరన్ ల నాణ్యత ను పర్యవేక్షించారు. హాస్పిటల్ లో గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. మండల, గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని సూచించారు. పెండింగ్ ఉన్న ఆస్పత్రి భవన నిర్మాణ పనులు, పూర్తి చేసి, కావలసిన వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పంచుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డాక్టర్ రాజశేఖర్, మెడికల్ సూపరింటెండెంట్ డా. కృప ఉషశ్రీ, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వరరావు, తిరుమలాయపాలెం మండల ఎంపిడివో సిలార్ సాహెబ్, తహసీల్దార్ విల్సన్, వైద్యాధికారులు, తదితరులు ఉన్నారు.



## సేవ్ మణుగూరు పోరాటాన్ని జయప్రదం చేయండి

**- ఈ నెల 22, 23 తేదీలలో నిరాహార దీక్షలు**

**- ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి వై. రాంగోపాల్**



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:** మణుగూరు ఏరియాలోని పీకే ఓసీ డిప్ సైడ్ ఎక్స్టెన్షన్ బ్లాక్‌ను సింగరేణికే కేటాయించాలని, మణుగూరు ఓసీపీ మూసివేయకముందే ఎక్స్టెన్షన్ అనుమతులు తేవాలని కోరుతూ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) ఆధ్వర్యంలో కేసీహెచ్‌పీ డీజీఎం రుక్మాన్సింగ్ గౌడేకు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ కార్యదర్శి వై. రామ్‌గోపాల్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఎంఎండీఆర్ చట్టం వల్ల దేశంలోని బొగ్గు బ్లాకులు ప్రైవేటు పరమవుతున్నాయని, నాడు రాష్ట్రంలో ఉన్న టీఆర్ఎస్ ప్రభుత్వం దీనికి మద్దతు తెలపడం వల్లే నేడు మణుగూరు పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్ వేలానికి వచ్చిందని అన్నారు. ఈ బ్లాక్‌ను ప్రైవేటుకు అప్పగిస్తే ఇక్కడ పనిచేస్తున్న 2,400 మంది సింగరేణి కార్మికులు, 3,000 మంది కాంట్రాక్ట్ కార్మికుల ఉపాధి దెబ్బతింటుందని, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లాల్సి వస్తుందని అన్నారు. మణుగూరు 170 యాక్ట్‌లో ఉన్నందున కేవలం ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే బొగ్గు తీయాలని అన్నారు. సేవ్ మణుగూరు నినాదంతో ఏరియాలోని అన్ని మైన్స్, డిపార్ట్‌మెంట్ల వద్ద నల్ల బ్యాడ్జీలు ధరించి కార్మికులు నిరసన తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ పోరాటంలో భాగంగా ఈ నెల 22, 23 తేదీలలో చేపట్టే నిరాహార దీక్షల కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర అధ్యక్షుడు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు హాజరవుతున్నారని తెలిపారు. కార్మికులు, పట్టణ ప్రజలు, మేధావులు, వ్యాపారులు, అన్ని రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన సంఘాలు ఈ ఈసేవ్ మణుగూరుఈ పోరాటాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆవుల నాగరాజు, ఆదర్ల సురేందర్, జి. శ్రీనివాసరావు, ఉడుత శివకుమార్, దండు విజయ్ కుమార్, దరిపెల్లి వెంకటేశ్వర్లు, ఎస్కే వలి, సందీప్, కార్తీక్ లోద్, నర్సయ్య, బైరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## మణుగూరులో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:**



మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు, ఏ ఐ సీ సీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. దేశ ప్రజల హక్కుల పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్నారని కొనియాడారు. ఆయన ఆశయాలను, పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన తీసుకెళ్లి కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు బోనగిరి శివ సైదులు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలామూరి రాజు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, మైనార్టీ అధ్యక్షుడు రహీమ్ పాషా, సర్పంచ్‌లు కలబోయినా మాధవరావు, జగిడి ప్రసాద్, ఉపసర్పంచ్ గాండ్ల సురేష్, సీనియర్ నాయకులు, వార్డు సభ్యులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతులకు సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలి

**- సీపీఎం మండల కమిటీ డిమాండ్**




**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున రైతులకు ఇబ్బంది కలగకుండా యూరియా, డీఏపీ వంటి ఎరువుల నిల్వలను ప్రభుత్వం సిద్ధంగా ఉంచాలని సీపీఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు డిమాండ్ చేశారు. ఆయన శుక్రవారం దామల్ల లెనిన్ బాబు అధ్యక్షతన జరిగిన మణుగూరు మండల కమిటీ సమావేశంలో మాట్లాడుతూ, ప్రైవేట్ వ్యాపారులు అధిక ధరలకు అమ్ముకోకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీని పటిష్టం చేయాలన్నారు. రైతులకు సకాలంలో ఎరువులు, నాణ్యమైన విత్తనాలు అందించాలన్నారు.. వ్యవసాయ అధికారులు గ్రామాల్లో అందుబాటులో ఉంటూ పంటల సాగుపై అవగాహన కల్పించాలని, ఎరువుల సరఫరాపై ప్రభుత్వం నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో. సిపిఎం సీనియర్ నాయకులు. సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు బొల్లం రాజు., మడి నరసింహారావు, పిట్టల నాగమణి, కుంజరాజు, తోట పద్మ., ఎం సుదర్శన్, తాటి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీఎస్‌లో పవర్ జేఏసీ ఆందోళన

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:** వైటీపీఎస్ స్టేజ్ 1, స్టేజ్ 2 లలోని యాష్ ప్లాంట్, కోల్ ప్లాంట్ లను ప్రైవేటీకరించే ప్రయత్నాలను నిరసిస్తూ టీజీపీఈ ( తెలంగాణ పవర్ ఎంప్లాయిస్)జేఏసీ ఆధ్వర్యంలో దశల వారి ఆందోళనలో భాగంగా మొదటి రోజైన శుక్రవారం బీటీపీఎస్ లో ధర్నా నిర్వహించారు.. అనంతరం వైటీపీఎస్ కోల్ ప్లాంట్, యాష్ ప్లాంట్ నిర్వహణ పనులను జెన్కో యాజమాన్యమే చేపట్టాలని కోరుతూ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న కు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టీజీపీఈ జేఏసీ బీ టీ పీ ఎస్ రీజినల్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్ రెడ్డి ప్రసంగిస్తూ వైటీపీఎస్ కోల్ ప్లాంట్, యాష్ ప్లాంట్ల నిర్వహణను ప్రైవేట్ కాంట్రాక్టర్లకు అప్పగించేందుకు ఇప్పటిక టెండర్లు ప్రకటించారని పేర్కొన్నారు. ఈ ప్రైవేటీకరణ నిరసిస్తూ టీజీపీ ఈ జేఏసీ సెంట్రల్ కమిటీ దశలవారి ఆందోళనకు పిలుపునిచ్చిందని తెలిపారు. ఈ ఆందోళనలో అధిక సంఖ్యలో ఉద్యోగులు పాల్గొని ప్రైవేటీకరణ కాకుండా యాజమాన్యంపై ఒత్తిడి తేవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



తెలంగాణ పవర్ ఇంజనీర్ అసోసియేషన్ సెంట్రల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ సెక్రెటరీ బి. రవి ప్రసాద్, తెలంగాణ పవర్ అసిస్టెంట్ ఇంజనీర్స్ అసోసియేషన్ నాయకులు సీ హెచ్ రవితేజ, కార్మిక సంగం 1535 అధ్యక్షులు వి.ప్రసాద్, కార్మిక సంఘం 1104 ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ, కార్మిక సంఘం 327 అధ్యక్షులు బి. కృష్ణ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ నాయకులు టి.శోభన్,, కెమిస్ట్రీ అసోసియేషన్ నాయకులు దయాకర్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులు ఉన్నత లక్ష్యంకై అడుగులు వేయాలి: ఎంపిడిఓ ముత్యాలరావు

**అశ్వాపురం, ప్రభాతవార్త, జూన్ 19:** విద్య జీవితంలో ఎదగడానికి ఎంతో ఉపయోగపడుతుందని, విద్య వల్లనే ఆర్థికాభివృద్ధి, సమాజాభివృద్ధి సాధ్యమని, చదువును చాలెంజ్ గా తీసుకొని విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఉన్నతమైన లక్ష్యాలతో ముందడుగు వేయాలని అశ్వాపురం ఎంపీడీవో ముత్యాలరావు అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభమైన నేపథ్యంలో శుక్రవారం మండలంలోని నెల్లిపాక బంజర్ హైస్కూల్ ని సందర్శించి అక్కడి పాఠశాలలోని విద్యార్థుల సంఖ్యను తెలుసుకొని రికార్డులు పరిశీలించారు అక్కడి ఉపాధ్యాయులతో హైస్కూల్ స్థితిగతులను తెలుసుకున్నారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి విద్య వల్ల కలిగే ప్రయోజనాలను వారికి వివరించారు. విద్యకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వ పాఠశాలలోనే మీ పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు.



## మణుగూరు పీహెచ్‌సీలో అవగాహన సదస్సు

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 19:** మణుగూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రపంచ సికిల్ సెల్ డే సందర్భంగా శుక్రవారం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్య అధికారులు మాట్లాడుతూ సికిల్ సెల్ అనేది వంశపారంపర్యంగా వచ్చే రక్త సంబంధిత వ్యాధి అని, ముందస్తు పరీక్షలు, సరైన వైద్య సలహాల ద్వారా దీని ప్రభావాన్ని తగ్గించవచ్చని పేర్కొన్నారు. వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అదేవిధంగా శివలింగాపురం గ్రామంలో ఫ్రైడే డ్రై డేకి కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలంలో దోమల వల్ల వ్యాపించే డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా వంటి వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, కూలర్లు, నీటి డబ్బాలను



ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయుర్వేద వైద్యురాలు డాక్టర్ పావని, సబ్ యూనిట్ ఆఫీసర్ వీరస్వామి, హెల్త్ ఎడ్యుకేటర్ డి. పరంగిణి, హెల్త్ అసిస్టెంట్లు రాంప్రసాద్, కృష్ణ, ఏఎన్ఎం రాధ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాధారణ బదిలీల ఎఫెక్ట్.....

**- జూలూరుపాడు పీహెచ్సీలో 6 స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీ**

**జూలూరుపాడు, ప్రభాతవార్త, జూన్ 19:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరు స్టాఫ్ నర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖలో ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో భాగంగా కొన్నేళ్లుగా ఇక్కడ పనిచేస్తున్న స్టాఫ్ నర్స్ లను ఉన్నతాధికారులు బదిలీ చేశారు. వారి స్థానాల్లో కొత్త ఉద్యోగులను నియమించడంలో జాప్యం జరగటంతో ఆసుపత్రిలో వైద్య సేవలకు అంతరాయం ఏర్పడింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు వైద్య సేవలు అందించడంలో స్టాఫ్ నర్సులు కీలకపాత్ర వహిస్తుంటారు. ఆసుపత్రిలో ప్రభుత్వ వైద్యులు రోగులను పరీక్షించి, తగు వైద్యం అందించేందుకు సిఫార్సు చేసినా, సేవలందించడంలో మాత్రం స్టాఫ్ నర్సుల బాధ్యత ఎక్కువగా ఉంటుంది. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత పదేళ్ల నుంచి వైద్య సేవలు అందించిన స్టాఫ్ నర్సులు ఒకేసారి అందరూ బదిలీ కావడం, వారి



స్థానాల్లో కొత్తవారి నియామకం జరగకపోవడంతో సమస్యగా మారింది. మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలు వైద్యం కోసం ప్రతి రోజు 100 నుంచి 150 మంది వరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వస్తుంటారు. స్టాఫ్ నర్సులు లేకపోవడంతో ఆరోగ్య ఉప కేంద్రాల్లో పని చేస్తున్న ఏఎన్ఎంలకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ప్రజలకు వైద్య సేవలు అంతరాయం జరగకుండా ఉండేందుకు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తక్షణమే ఖాళీగా ఉన్న స్టాఫ్ నర్స్ పోస్టుల నియామకం జరపాలని పలువురు కోరుతున్నారు.

# ఇల్లందు అభివృద్ధిపై కమిషనర్‌తో మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ భేటీ



**ఇల్లందు అర్బన్, జూన్ 19, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సందీప్‌ను 22వ వార్డు మాజీ కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్, తన మిత్రబృందంతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇల్లందు పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. పట్టణంలో పారిశుధ్యం, మౌలిక వసతుల మెరుగుదల, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, డ్రైనేజీ వ్యవస్థ బలోపేతం వంటి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఇల్లందు పట్టణాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా నడిపిస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతల్లో విజయవంతం కావాలని కమిషనర్ సందీప్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంకపాక నవీన్ కుమార్‌తో పాటు మిత్రబృంద సభ్యులు లెక్చరర్ మధుకర్, ప్రసాద్ పాల్గొన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే ఇల్లందు మరింత అభివృద్ధి చెందుతుందని వారు అభిప్రాయపడ్డారు.

# ప్రపంచ సికిల్ సెల్ ఎనీమియా దినోత్సవం

**టేకులపల్లి, ప్రభాతవార్త:** టేకులపల్లి మండలం సులానగర్ ప్రాథమిక






ఆరోగ్య కేంద్రంలో జిల్లా ప్రోగ్రెస్ ఆఫీసర్ డాక్టర్ కందుల దినేష్ ఆధ్వర్యంలో సికిల్ సెల్ వ్యాధి నిర్ధారణ కొరకు సికిల్ సెల్ క్యారియర్లకు ఉచిత జెన్యూన్ నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించారు ఈ శిబిరానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ హాజరై సికిల్ సెల్ క్యారియర్లకు వారి తల్లిదండ్రులకు సిబ్బందికి వ్యాధిపై అవగాహన కల్పించారు 2047వ సంవత్సరం నాటికి భారతదేశం నుండి సికిల్ సెల్ రక్తహీనతను తొలగించడానికి భారత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఖరీదైన ఉచిత నిర్ధారణ పరీక్షలను వినియోగించుకొని సికిల్ షెల్ వ్యాధి లేని సమాజ స్థాపన కొరకు అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో డాక్టర్ కంచర్ల వెంకటేష్ మనీషా పుణ్య శ్రీ ఆరోగ్య విస్తరణ అధికారి రాంప్రసాద్ హరి కిషన్ దేవా పున్నమయ్య రంజిత్ చంద్రకళ విజయ కౌసల్య హారిక తదితరులు పాల్గొన్నారు.

# ప్రీ ప్రైమరీ టీచర్స్,ఆయా పోస్టుల అభ్యర్థులు ఇంటర్వ్యూలు పూర్తి...

**- జాబితా ఎంపిక కోసం సబ్ కలెక్టర్‌కు పంపించిన అధికారులు....**



**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**

సత్తుపల్లి మండలంలో ఫ్రీ ప్రైమరీ పోస్టు టీచర్లకు, ఆయాలకు దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగులైన అభ్యర్థులను సత్తుపల్లి తాసిల్దార్ కార్యాలయంలో ఇంటర్వ్యూలునిర్వహించారు. మండలంలో పూర్వ ప్రాథమిక తరగతులకు సంబంధించిన ఏడు ప్రాథమిక పాఠశాలల కు తాత్కాలిక ప్రాతిపదికపై ఎంపిక చేసిటీచరు కు నెలకు గౌరవ వేతనం రూ 8,000 లు ఆయాల కు నెలకు గౌరవ వేతనం రూ6,000 లు చొప్పున ఇవ్వనున్నారు. అట్టి అభ్యర్థులను ఎంపిక చేయుటకు నిరుద్యోగ అభ్యర్థుల నుండి మండల విద్యాశాఖ అధికారి రాజేశ్వరరావు దరఖాస్తుల లను కోరడం జరిగింది. అయ్యగారు పేట పాఠశాల కు ఉపాధ్యాయ పోస్టులకు 44 మంది, ఆయాలు ఎనిమిది మంది,కాకర్లపల్లి పాఠశాలకు 20 మంది, ఆయాలు 15 మంది,ఎన్టీఆర్ కాలనీ పాఠశాలకు 29 మంది, ఆయాల్ నలుగురు, సిద్ధారం పాఠశాలకు 15 మంది, ఆయాలుముగ్గురు,గుడిపాడు పాఠశాలకు 33 మంది, ఆయాలు ఐదుగురు, బుగ్గపాడుపాఠశాలకు 16 మంది టీచర్లు, ఆయాలు ఇద్దరూ, చొప్పున ఏడు పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల కొరకు 166 మంది, ఆయా పోస్టుల కొరకు 45 మంది చొప్పున నిరుద్యోగులైన అభ్యర్థులు దరఖాస్తు లు చేసుకున్నాను. వీరందరినీ తాసిల్దార్ కార్యాలయంలో ముగ్గురు కమిటీ గల అధికారులైన తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, ఎంఈఓ ఎన్ రాజేశ్వరరావు లు ఒక్కొక్క అభ్యర్థిని ఇంటర్వ్యూ చేసి1 : 3 చొప్పున లిస్టు తయారుచేసి తుది జాబితా కొరకు కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ ఐఏఎస్ దృష్టికి పంపించినట్లు ఎంఈఓ రాజేశ్వరరావు శుక్రవారం ప్రబాతవార్తకు తెలిపారు.

# విద్యార్థి జీవితంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యం



**కల్లూరు, జూన్ 19, ప్రభాతవార్త:**

విద్యార్థి జీవితంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి అన్నారు. కల్లూరు లోని జిల్లా యువజన క్రీడల శాఖ ద్వారా రూ 10 లక్షలతో మంజూరైన ఆట స్థలం క్రీడా సామాగ్రి ఏర్పాటు చేసిన పిల్లల పార్కును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే రాగమయి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంతో ముఖ్యమని క్రీడలు విద్యార్థిని విద్యార్థులకు శరీర దారుఢ్యానికి, చురుకుతనానికి ఎంతో ఉపయోగకారిగా ఉంటాయని ఆయన పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరికి క్రీడలు విద్య వైద్యం ప్రతి ఒక్కరికి రాబోతుందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను పేద నిరుపేద అనేక సామాజిక వర్గాలకు పథకాలను అందించిన ఘనత రేవంత్ రెడ్డి ప్రభుత్వానిదేనని అన్నారు. మండలంలోని చెన్నూరు గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులు చురుకుగా కొనసాగుతున్నాయని వివరించారు. అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఏర్పాటు



చేసినకార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులతో ఎంపీ మరియు ఎమ్మెల్యే సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనముగా ప్రారంభమైన ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో పోస్టుమార్టంకు కావలసిన సామాగ్రి ఎక్స్ రే సామాగ్రి పలు రకాల సామాగ్రి అవసరమగు వాటిని గుర్తించి ప్రణాళికను తయారుచేసి వైద్యులు రమేష్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ కమిషనర్ జి సాయి కృష్ణారెడ్డి ,డి ఈ రాంబాబు, తహసిల్దార్ బ్రహ్మేశ్వర రావు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఎంఈఓ నివేదిత, మార్కెట్ కమిటీ చైర్మన్ నీరజాదేవి ,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్రావు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు సర్పంచులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పో ట్రు అర్జున్ రావు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# నాలుగు దశాబ్దాల క్రితం వార్తలు సేకరించటం ఒక సవాల్

**- ప్రతిరోజు వార్తల కోసం జర్నలిస్టుల వేట**

**ఇల్లందు అర్బన్, జూన్ 19, ప్రభాతవార్త:**

ఇల్లందులో నాలుగు దశాబ్దాల క్రితం వార్తలు సేకరించటం ఎంతో కష్టంగా ఉండేదని, ప్రతిరోజూ వార్తల కోసం తిరగవలసి వచ్చేదని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి సూర్యనారాయణ తెలిపారు. ఇల్లందు ప్రాంతంలో జర్నలిజం 43 వసంతాలు పూర్తి చేసుకుందని, అప్పటి వార్తాసేకరణ విశేషాలు ఆయన ఈ పత్రికా ప్రతినిధికి తెలియజేశారు. జర్నలిజం పట్ల అంతగా అవగాహన లేని ఆ రోజుల్లో ఎవ్వరూ జర్నలిస్టులకు పట్టణంలో, వారి వారి ప్రాంతాల్లో జరిగే వార్తావిశేషాలు చెప్పేవారు కాదు. వ్రాత పూర్వకంగా పత్రికా ప్రకటనలు ఇచ్చేవారు కాదు. వార్తాసేకరణకు పాత్రికేయులు దూరప్రాంతాలకు సైతం నడచి వెళ్లేవారు. ఎంత ప్రయత్నించినా రోజుకు ఒకటి, రెండు వార్తలు సేకరించటం బహు కష్టంగా ఉండేది. సాంకేతిక పరిజ్ఞానం, సమాచార సౌకర్యాలు అభివృద్ధి చెందని ఆ రోజుల్లో ఎక్కడ ఏమి జరిగినా తెలిసేది కాదు. మారుమూల గ్రామాల్లో జరిగే విశేషాలు తెలుసుకోటానికి జర్నలిస్టులు బస్టాండ్ కు వెళ్లి ఆయా బస్సులనుండి దిగే ప్రయాణికులను అడిగేవారు. అప్పట్లో నాలుగైదు దినపత్రికలు మాత్రమే ఇక్కడకు వచ్చేవి. నలుగురైదుగురు పాత్రికేయులు మాత్రమే ఉండేవారు. పత్రికా కార్యాలయాలు, ప్రెస్ క్లబ్బులు, టెలిప్రింటర్లు, కంప్యూటర్లులేని ఆ రోజుల్లో సేకరించిన వార్తలను జాగ్రత్తగా ఒక కవర్ లో పెట్టి పోస్టు ద్వారా విజయవాడ లోని పత్రికాప్రచురణ కేంద్రాలకు పంపేవారు. పత్రికల్లో ప్రచురించబడే ముందు వార్తలను ఎంతో నిశితంగా పరిశీలించేవారు. తాము పంపిన వార్త ప్రచురితం అయితే ఆయా జర్నలిస్టులు ఎంతో ఆనందానికి లోనయ్యేవారు. పత్రికల్లో వార్తలు చూసుకోటానికి లైబ్రరీలు లేదా ప్రభుత్వ కార్యాలయాలను ఆశ్రయించేవారు. పత్రికల్లో తమ పేర్లు ప్రచురితమైన సందర్భాల్లో సదరు వ్యక్తుల సంతోషానికి హద్దులు ఉండేవి కావు.. వారు ఈ ఆనందాన్ని తమ మిత్రులతో పంచుకొనేవారు. కుగ్రామాలు, పల్లెల్లో అతి ప్రయత్నం మీద ఒకటి అరా పేపర్లు వెళ్ళేవి. వాటిని అక్కడి ఔత్సాహికులు గుమికూడి చదువుకునేవారు. ఎంతో అంకితభావంతో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా, ప్రజాహితమే లక్ష్యంగా, ఎన్నో వ్యయప్రయాసలతో వార్తలు సేకరించి వాటిని ప్రచురణాకేంద్రాలకు పంపి తమ విద్యుక్త ధర్మాన్ని అంకితభావంతో నిర్వర్తించిన పాత్రికేయులు ఎంతో అభినందనీయులని సీనియర్ జర్నలిస్ట్ సూర్యనారాయణ తమ అనుభవాలు నెమరువేసుకున్నారు.

# సాదాబైనమా, వారసత్వ కొనుగోలు చేసిన భూములను పట్టాలు జారీ చేయాలి: యూత్ కాంగ్రెస్ నాయకులు

**టేకులపల్లి, ప్రభాతవార్త:**

టేకులపల్లి మండల రైతాంగానికి సాగు చేసుకుంటున్న సాధాబైనామ వారసత్వ ఇతర కొనుగోలు చేసిన వ్యవసాయ భూములను పట్టాలు జరిచేయాలని టేకులపల్లి మండల తహసిల్దార్ వీరభద్రంకు యూత్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రం అందజేశారు పట్టాలు జారీ చేయడం వల్ల రైతులకు పిఎం కిసాన్ రైతు భరోసా పంట రుణాలు వంటి ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం కల్పించాలని అర్హులైన రైతులకు తొలి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూక్య వెంకటేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ఈశ్వర్ నాయక్ టేకులపల్లి మండల అధ్యక్షులు మూడ్ పవన్ తదితరులు పాల్గొన్నారు.






## విద్యా బోధనలో అడ్మిషన్లు వైరా కాలేజీ ముందు ఉండాలి

**ప్రభుత్వ ఇచ్చిన ఉచిత పుస్తకాలు మంచిగా సద్వినియోగం చేసుకోవాలి విద్యార్థులకు సూచన**

**ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాశాఖ జిల్లా అధికారి రవిబాబు**

*వైరా టౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)*

విద్యా బోధనలో ,కాలేజ్ అడ్మిషన్లు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందంజలో ఉండాలని ఖమ్మం జిల్లా ఇంటర్ విద్యాధికారి రవి బాబు తెలిపారు. శుక్రవారం స్థానిక వైరా పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మిక తనిఖీలో భాగంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసం వీరాస్వామి ఆధ్వర్యంలో జరిగిన స్టాఫ్ సమావేశంలో మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు మరియు సిబ్బంది. ఈ పోటీ యుగములో పోటీ ప్రపంచంలో అంకితభావంతో పనిచేసి విద్యాబోధనలో, అడ్మిషన్ పెంచడంలో కీలకమైన పాత్ర వహించాలని కోరారు.ఈ సందర్భంగా కళాశాల అడ్మిషన్స్ ను పరిశీలించడం జరిగింది. సంతృప్తి వ్యక్తం చేస్తూ, ఇంకా కళాశాల అడ్మిషన్లు అతి తొందరలో పెంచాలని టార్గెట్ ను మించి చేయాలని కోరారు. అదేవిధంగా విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ నేర్పాలని ఈ విద్యా సంవత్సరంలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు వార్షిక పరీక్షలతో పాటు, ప్రాక్టికల్స్ కూడా అన్ని సబ్జెక్టులో నిర్వహించాలని. వారికి సమాజం లోని అన్ని విషయాలు అర్థం అయ్యేటట్టు సంబంధిత అధ్యాపకులు చూడాలని కోరారు. సైన్స్ అధ్యాపకులు మారుతున్న పోటీ ప్రపంచంలో విద్యార్థులకు టెక్స్ట్ బుక్ నాలెడ్జ్ తో పాటు కొత్తగా వస్తున్న మార్పుల్ని తెలియజేయాలని. నర్సరీ లాంటి వాటిలో ప్రాక్టికల్స్ చేపించాలని కోరారు. అదేవిధంగా ఒకేషనల్ అధ్యాపకులు రోబోట్ మెకానిక్ లో వస్తున్న కొత్త విషయాలని విద్యార్థులు తెలియజేస్తూ, వారికి ప్రాక్టీస్ నాలెడ్జి అందించాలని వోకేషనల్ విద్యార్థుల సంఖ్య పెంచాలని ఆదేశించారు. విద్యార్థులు హాజరుశాతం పెంచడానికి ప్రతిరోజు అధ్యాపకులు కృషి చేయాలని ఎప్పటికప్పుడు సెల్ఫోన్ ద్వారా వారి తల్లిదండ్రులకు మెసేజ్లు పంపించాలని కోరారు. అదేవిధంగా అకాడమిక్ సంబంధించిన విషయాలన్నిటిని అధ్యాపకులు సూచించడం జరిగింది. త్వరలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అల్పాహారం,మిడ్ డే మీల్స్ పథకాలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించడం జరిగింది .అనంతరం ఇంటర్ బోర్డు పంపిణీ చేసిన తెలుగు అకాడమీ ఉచిత పుస్తకాలను ఇంటర్ విద్యాధికారి రవిబాబు మొదటి సంవత్సర విద్యార్థులకు, ద్వితీయ సంవత్సర విద్యార్థులకు పంపిణీ చేస్తూ విద్యార్థులు ఈ పుస్తకాన్ని సద్వినియోగం చేసుకోవాలని పోటీ పరీక్షలకు ఈ పుస్తకాల బాగా ఉపయోగపడతాయని వారు మంచి ఉత్తీర్ణత సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ వాసం వీరాస్వామి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.



## వైరాలో జర్నలిస్టుల ఆందోళన తాసిల్దార్ కు వినతి పత్రం

*వైరా టౌన్ జూన్ 19 (ప్రభాతవార్త)*

వైరా నియోజకవర్గ కేంద్ర ఆరసీ ఇన్చార్జ్‌లకు మండల స్థాయి అక్రిడేషన్ కార్డులు, జిల్లా బస్సు పాసులు జారీ చేయడాన్ని నిరసిస్తూ యూనియన్లకు అతీతంగా వైరా ప్రింట్ మీడియా జర్నలిస్టులు శుక్రవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.జర్నలిస్టుల హక్కుల సాధన కోసం దశలవారీగా ఆందోళనలు చేపట్టాలని నిర్ణయించారు. అనంతరం తాసిల్దార్ సురేష్ కు వినతిపత్రం అందజేసి, గతంలో అమలులో ఉన్న విధానంలోనే అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసులు మంజూరు చేయాలని కోరారు.ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ, ప్రభుత్వం నుంచి అందే శాశ్వత ప్రయోజనాలైన అక్రిడేషన్ కార్డులు, బస్సు పాసుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం సరైంది కాదని విమర్శించారు. బ్యూరోలు, డెస్క్ జర్నలిస్టులు, మండల విలేకరులను వేర్వేరుగా విభజించి, కార్డుల రంగుల్లోనూ తేడాలు చూపడం తగదన్నారు.జీవో నెం.252 జర్నలిస్టుల మధ్య చిచ్చు పెట్టిందని, జర్నలిస్ట్ ప్రతినిధులను అనేక విధాలుగా విస్మరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిలా పనిచేస్తున్న జర్నలిస్టులను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. గత 15 నుంచి 30 ఏళ్లుగా అమలులో ఉన్న విధానాన్ని కొనసాగిస్తూ నియోజకవర్గ స్థాయిలో పనిచేస్తున్న పత్రికల ఆరసీ ఇన్చార్జ్‌లకు గుర్తింపు కల్పించి, జిల్లా అక్రిడేషన్‌తో పాటు రాష్ట్ర స్థాయి బస్సు పాసులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు న్యాయం జరగని పక్షంలో హక్కుల కోసం మరింత ఉధృతంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు పారుపల్లి కృష్ణారావు, మేడ సూర్య ప్రసాద్, సూతకాని ప్రేమ్చంద్, గొల్లమందల విజయ్, పులి కృష్ణార్జున, ప్రశాంత్, నల్లమోతు శ్రీనివాసరావు, ఆది శ్రీకాంత్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామరెడ్డిని కలిసిన జన్నారం

## ఎస్ టి కాలనీ సర్పంచ్ బానోతు మణీ

*ఏన్కూరు, జూన్ 19, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని జన్నారం ఎస్.టి కాలనీ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరుతూ.. జన్నారం గ్రామ సర్పంచ్ బానోతుమణి..చిరంజీవి..కాంగ్రెస్ పార్టీ ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ స హాయం రఘురామరెడ్డిని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జన్నారం ఎస్.టి కాలనీలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.కాలనీలో సీసీ రోడ్లు.. డ్రైనేజీ వ్యవస్థ.. తాగునీటి సౌకర్యాలు.. వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులకు నిధులు కేటాయించి త్వరితగతిన పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ బానోతు మణి,చిరంజీవి వినతిని సానుకూలంగా స్వీకరించిన ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి..సంబంధిత అధికారులతో చర్చించి అభివృద్ధి పనులకు అవసరమైన సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



## అంగన్ వాడి కేంద్రంలో అక్షరాభ్యాసం

*కామేపల్లి, జూన్ 19 (ప్రభాతవార్త):*

కామేపల్లి మండలం ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసి 2,3 అంగన్ వాడి సెంటర్ లో పిల్లలకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని శుక్రవారం ప్రారంభించారు.పల్లె దవాఖాన లో వర్షాకాలం లో ప్రజలకు అందుబాటులో ఉండాలని వైద్య సిబ్బందిని కోరారు.రోగులకు అందించే షుగర్,బిపి, జ్వరం మాత్రాలను పరిశీలించారు. అనంతరం ఓల్డ్ వాటర్ ట్యాంక్ మెట్లకు పెయింటింగ్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, పిల్లలు వారి తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



## సుదీర్ఘ నిరీక్షణకు మోక్షంఎట్టికేలకు డ్రైనేజీ మరమ్మత్తు పనులు ప్రారంభం

**వైరా ఎమ్మెల్యే చే శంకుస్థాపనెల రోజుల్లో పూర్తి చేయాలిఎమ్మెల్యే**

*కారేపల్లి జూన్ 19 ప్రభాతవార్త*

సింగరేణి మండలం మాదారం గ్రామంలో స్థానిక ప్రజలు కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీ వరద నీటి సమస్యతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు ఎంతోమంది అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేసిన క్రమంలో జిల్లా కలెక్టర్ నిర్వహించే ప్రజావాణిలో చేసిన విజ్ఞప్తులవార్త" దిన పత్రిక లో ప్రచురితమైన కథనాల ప్రభావంతో పాటు మాదారం గ్రామానికి చెందిన కోటి సరళ పలుమార్లు జిల్లా అధికారులను కలిసి తమ బాధలను విన్నవించుకున్నారు. ఈ క్రమంలో గత సంవత్సరం అక్టోబర్ 28వ తేదీ



డిప్యూటీ సీఈవో నాగ పద్మజ స్వయంగా మాదారం గ్రామంలో పర్యటించారు. ఇకపోతే వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్ నాయక్ దృష్టికి మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని తెలపడంతో ఎమ్మెల్యే జిల్లా అధికారుల తో మాట్లాడి జడ్పీ నిధులు 15 లక్షలు మండల ప్రజా పరిషత్ నిధులు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. దీంతో కొన్ని సంవత్సరాలుగా గ్రామ ప్రజలు ఎదురుచూసిన డ్రైనేజీ మరమ్మత్తులకు సంబంధించి సుదీర్ఘ నిరీక్షణకు మోక్షం లభించింది. మాదారం గ్రామ పర్యటనకు గురువారం విచ్చేసిన వైరా శాసనసభ్యులు మాలోతు రామదాసు నాయక్ డ్రైనేజీ మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన డ్రైనేజీ మరమ్మత్తులను కాంట్రాక్టర్ నెల రోజుల్లోపు పూర్తిచేయాలని ఆదేశించారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడవద్దని తక్షణమే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని కోరారు. మరమ్మతు పనులలో నాణ్యత లోపించవద్దని మండల అధికారులను పర్యవేక్షి ంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఒరుగంటి వెంకటేశ్వర్లు ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా రాణి మాజీ సర్పంచ్ అజ్మీర నరేష్ నాయక్ రాష్ట్ర మహిళా నాయకురాలు పగడాల మంజుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూరి రాంబాబు సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య పెదపోయిన ఉమా శంకర్ గుడిపూడి తిరుమలరావు మాజీ ఎంపీటీసీ భాగం రూప నాగేశ్వరరావు గ్రామ శాఖ నాయకులు కిలారి అప్పారావు కిలారి వెంకటేశ్వర్లు కాసాని లక్ష్మీనారాయణ ఎస్కె బందెల్లి తుమ్మజీ రామ్మూర్తి పాపిని నాగేశ్వరరావు పాల్గొన్నారు.

### పల్లపాటి మల్లమ్మ మృతికి బీఆర్ఎస్ నేతలు నివాళి

*కారేపల్లి జూన్ 19 ప్రభాతవార్త*

సింగరేణి మండలం గిద్దవారిగూడెం గ్రామానికి చెందిన పల్లపాటి మల్లమ్మ శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందడంతో వైరా నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు బానోత్ మనీషా, లక్ష్మ మదన్లాల్ నేతలు ఆమె పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పల్లపాటి మల్లమ్మ మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ నాయకులు ఎస్కె గౌసుద్దీన్ మాజీ జడ్పిటిసి వాంకుడు జగన్ డొంకెన్ రవీందర్ గౌడ్ గ్రామ ప్రజలు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు.



# క్యాంప్ కార్యాలయంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే..



**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త :**

సత్తుపల్లి పట్టణంలోని ద్వారకాపురిఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ మొక్కలు నాటారు. దేవత వృక్షాలైన రాగి, ఉసిరి, వేప, మొక్కలను ఎమ్మెల్యే చేతుల మీదగా నాటారు. ఈ కార్యక్రమంలో ఏలూరు కు చెందిన ప్రముఖ మెడిటేషన్ గురూజీ, స్థానికులు వంగర రాకేష్ , ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు..

**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**



లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు పార్లమెంట్ నెంబర్ రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలను సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, దేశ ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నిరంతరం పోరాడుతున్న నాయకుడని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ,వైస్ చైర్ పర్సన్, మహమ్మద్ రెహ్నా కమల్ పాషా, బొంతు సుమలత వేణు, మండల ,పట్టణ పార్టీ అధ్యక్షులు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి , గాదెచెన్నారావు, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, నాగళ్ళ నాగేశ్వరరావు, పింగళి శామ్యూల్, కౌన్సిలర్ తోట సుజలా రాణి, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు.

# ఏఐటీయూసీ జేవిఆర్ఓసి ఫిట్ కార్యదర్శిగా ఉపేంద్ర చారి....

**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**



సత్తుపల్లి సింగరేణి ఏరియా జెవిఆర్ఓసి ఏఐటియుసి ఫిట్ కార్యదర్శిగా ఉపేంద్ర చారిని ఏఐటిసి అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, సెంట్రల్ కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి బ్రాంచ్ కార్యదర్శి సముద్రాల సుధాకర్ ఆధ్వర్యంలో నియమించారు. ఇకనుంచి ఉపేంద్ర చారి పిట్ కార్యదర్శి బాధ్యతలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ దారభీమయ్య, బ్రాంచ్ అసిస్టెంట్ కార్యదర్శి సూర్య ప్రకాష్, ఏఐటీయూసీ సత్తుపల్లి బ్రాంచ్ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిజిటల్ లెర్నింగ్ శిక్షణ తరగతులు ప్రారంభం..

**సత్తుపల్లి జూన్19ప్రభాతవార్త:**



సత్తుపల్లి జేవియర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో శుక్రవారం రెండు రోజులు పాటు జరిగే అన్న అక్క మెంటార్ షిప్ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపల్ డా ఎన్ గోపి ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాల కొత్తగూడెం అధ్యాపకురాలు హరిత నోడల్ టీచర్స్ కి ట్రైనింగ్ క్లాసులు నిర్వహించారు .ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా ఎన్ గోపి ,వైస్ ప్రిన్సిపల్ ఎస్ కె పీర్ సాహెబ్, నోడల్ టీచర్స్ జి వీరారెడ్డి , సుభాషిని , ఓ చెన్నారావు, డిగ్రీ మూడవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు పాల్గొన్నారు.

# నెరవేరిన సత్తుపల్లి 5వ వార్డు 15 ఏళ్ల కళ...

## - కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతో సీసీ రోడ్ నిర్మాణం...

**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 5వ వార్డులో నగరాభివృద్ధిలో భాగంగా మరో ముఖ్యమైన అభివృద్ధి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ల ప్రత్యేక సౌరవతో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రిహానా కమల్ పాషా, 5వ వార్డు కౌన్సిలర్ ఎస్.కే. హకీమ్ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదురుచూస్తున్న సీసీ రోడ్ నిర్మాణపనులుప్రారంభమయ్యాయి.గత 15 సంవత్సరాలుగా వివిధ ప్రభుత్వాలు అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలు మొరపెట్టుకున్నప్పటికీఈ ప్రాంతంలో రోడ్డు నిర్మాణం జరగలేదు. వర్షాకాలంలో బురద, వేసవిలో దుమ్ముతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ వచ్చారు. అనేకసార్లు సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం దొరకలేదు.అయితే ప్రజా సంక్షేమం, మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతుల కృషి, చైర్‌పర్సన్ రిహానా కమల్ పాషా ప్రత్యేక దృష్టి, కౌన్సిలర్ హకీమ్ నిరంతర అనుసరణతో ఈ సీసీ రోడ్ నిర్మాణం సాధ్యమైందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు గొర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ,15 సంవత్సరాలుగా ప్రజలు ఎదురుచూస్తున్న రోడ్డు నిర్మాణం నేడు కార్యరూపం దాల్చడం ఎంతో ఆనందంగా ఉంది. మా వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దంపతులకి, మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి రిహానా కమల్ పాషా కి, కౌన్సిలర్ హకీమ్ కి వార్డు ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ సత్తుపల్లిని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# పుస్తకాల పేరుతో అధిక పీజీలువసూలు చేస్తున్న పాఠశాల యజమాన్యాలు...

## - బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు

**సత్తుపల్లి జూన్ 19 ప్రభాతవార్త:**



వేసవి సెలవులు అనంతరం పాఠశాలలు తిరిగి ప్రారంభించడంతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాల పేరుతో తల్లిదండ్రుల దగ్గర అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు ఆరోపించారు. బీజేపీ సత్తుపల్లి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బాణావత్ విజయ్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా ప్రధాన కార్యదర్శి నాయుడు రాఘవరావు మాట్లాడుతూ, పాఠశాల యాజమాన్యాలు అధిక ఫీజులను తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారనే విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు.గత వారం రోజులు నుంచి అనేకమంది తల్లిదండ్రుల నుంచి ఫిర్యాదులు తమ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు అందాయన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పుస్తకాల రూపంలో పాఠశాల యాజమాన్యాలు వసూలు చేస్తున్న ఫీజులను చూసి బెంబేలెత్తుతున్నా రణి రాఘవరావు అన్నారు. కాబట్టిపాఠశాలయాజమాన్యాలు పుస్తకాల అసలు ధరను మాత్రమే తీసుకోవాలని, బయటకొనుకున్నందుకు కూడా తల్లిదండ్రులకు అవకాశం కల్పించాలని ఆయన అన్నారు.ఇవేమీ లేకుండా ఐదు రెట్లు, ఆరు రెట్లు కలిపి పుస్తకాలను విక్రయిస్తున్నారనిఆరోపించారు.ఇప్పటికే సంబంధిత విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందని, అయినప్పటికీ మీరు ఫీజులు తగ్గించకపోతే జిల్లావిద్యాశాఖఅధికారికికలెక్టర్ కు కూడా ఫిర్యాదు చేస్తామని రాఘవరావు అన్నారు.కాబట్టి విద్యాసంస్థల యాజమాన్యాలు తల్లిదండ్రుల ఆవేదనను గుర్తించిఫీజులుతగ్గించాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ,మండల ప్రధాన కార్యదర్శి మందా శివకృష్ణ యాదవ్,పట్టణ కార్యదర్శి కార్తీక్ యాదవ్,అశోక్, దంత వైద్యులుడాక్టర్ నూతల కంటే పెద్దిరాజు,వీరబాబు, సీనియర్ నాయకులు మన్నేని నరసింహామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రక్షణతో కూడిన ఉత్పత్తి, కార్మికుల భద్రతే ధ్యేయం...

## - ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు...

**సత్తుపల్లి జూన్19ప్రభాతవార్త:**




బొగ్గు ఉత్పత్తితోపాటు కార్మికుల భద్రతా ప్రమాణాల అమలు, కార్మికుల సంక్షేమం, పని స్థలాల్లో ప్రమాదాల నివారణకు తీసుకోవలసిన చర్యలు, భద్రతపై అవగాహన పెంచి సమన్వయంతో పనిచేయడం అవసరమని కార్మికుల భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని సత్తుపల్లి సింగరేణి ఏరియా ఐ ఎన్ టి యు సి వైస్ ప్రెసిడెంట్ బి కోటేశ్వరరావు పేర్కొన్నారు.సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని ఆర్‌సీఓఏ క్లబ్‌లో శుక్రవారంజరిగిన 20వ ఏరియా స్థాయి త్రైపాక్షిక సేఫ్టీ రివ్యూ సమావేశంలో ఐఎన్‌టీయూసీ సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు పాల్గొని పై విధంగా అన్నారు.ఈ సమావేశంలో ముఖ్య అతిదులుగా డైరెక్ట్ పి పి కొప్పుల వెంకటేశ్వర్లు,డి ఏం ఎస్ అధికారులు సత్యనారాయణ వారి బృందం, కొత్తగూడెం, కార్పొరేట్, సత్తుపల్లి, ఇల్లందు ఏరియాల అధికారులు, మైనింగ్ ఇన్‌స్పెక్టర్లు, సింగరేణి డైరెక్టర్లు, జీఎంలు, హెచ్‌వోడీలు, ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ, యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు. ముఖ్యం గా సత్తుపల్లి ఏరియాలోని జేవిఆర్ఓసి,కిష్టారం ఓసి, జేవియర్ సి ఎచ్ పి నందు మ్యాన్ పవర్ కొరత ఎక్కువ గా ఉన్నది. ముఖ్యంగా ఈపి టెక్నీషియన్స్, ఈపీ ఎలక్ట్రీషన్, క్లరికల్, ఫోర్ మెన్, ఓవర్ మెన్,జనరల్ మజూర్ల కొరత ఎక్కువగా ఉన్నది. ఈ మధ్యకాలంలో విడుదల చేసిన సర్ఫేస్ జనరల్ మజూర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని అలాగే సత్తుపల్లి ఏరియాలో ఖాళీగా ఉన్నటువంటి అన్ని డిసిగ్నేషన్ల సంబంధించిన పోస్టులను వెంటనే ఫుల్ ఫిల్ చేయాలని అలాగే ఈపీ ఆపరేటర్ల కు సంబంధించి టైం టు టైం రావలసిన గ్రేడ్ టెస్ట్ లను వెంటనే నిర్వహించాలని కోటేశ్వరరావు కోరడం జరిగింది.సత్తుపల్లిలో ఉన్నటువంటి డిస్పెన్సర్ని ఏరియా హాస్పిటల్ గా నిర్వహించాలి. అలాగే సత్తుపల్లిలో డాక్టర్ల కొరత ఎక్కువగా ఉన్నది వెంటనే ఫిమేల్ డాక్టర్ని అపాయింట్ చేయాలి. ప్రస్తుతం రెండు పడకలు గా ఉన్న హాస్పిటల్ ను 10 పడకలు గా ఏర్పాటు చేయాలని కోటేశ్వరావు కోరారు.

## ఓటర్ల జాబితా సమగ్రత కోసమే సర్

*నేలకొండపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

ఓటర్ల జాబితా యెక్క సమగ్రతను కాపాడేందుకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐర్) కార్యక్రమంను చేపడుతున్నట్లు నేలకొండపల్లి మండల తహసీల్దార్ పి.రాంప్రసాద్ వెల్లడించారు. శుక్రవారం నేలకొండపల్లి లోని స్థానిక రైతు వేదిక నందు బి.ఎల్.ఓ, బి.ఎల్.ఏ, సర్పంచ్ లకు ఖిసర్ఖి



కార్యక్రమం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ రాంప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుత ఓటర్ల డేటాను 2002 నాటి ఓటర్ల డేటాతో పక్కాగా లింక్ చేస్తున్నామన్నారు. సర్ కార్యక్రమం ఒక ప్రత్యేక సమగ్ర సవరణ, చనిపోయిన వారి పేర్లు, శాశ్వతంగా ఊరు విడిచి వెళ్లిపోయిన వారి పేర్లు లేదా నకిలీ ఓట్లు కలిగిన వారి పేర్లను తొలిగించేందుకు,18 ఏళ్లు నిండిన యువతను ఓటర్ల జాబితాలో చేర్చటం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. బి.ఎల్.ఓ లు ఇంటింటికి వెళ్లినప్పుడు రాజకీయ పార్టీల బూత్ లెవల్ ఏజెంట్స్ లోకల్ గైడ్ గా వ్యవహరించాలని సూచించారు. ఈ నెల 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి గణన నిర్వహిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సదస్సులో నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య, డిప్యూటీ తహశీల్దార్ కనకం నరసింహారావు, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు అల్లం రవికుమార్, ఆలస్యం మధుసూదనరావు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు బొడ్డు బొందయ్య, రాయపూడి నవీన్, కె.వీ.రెడ్డి, మారిశెట్టి వెంకటేశ్వరరావు, పాగర్తి సుధాకర్, శీలం అప్పారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, పాకనాటి కన్నారెడ్డి, చెరుకుపల్లి రాజేష్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## విత్తన దుకాణాల్లో పోలీసుల తనిఖీలు.

*కూసుమంచి, జూన్ 19( ప్రభాతవార్త ) :*

రైతులను మోసం చేసే నకిలీ విత్తన మాఫియాపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీస్ శాఖ సిద్ధంగా ఉందని కూసుమంచి సీఐ సంజీవ్, ఎస్ ఐ నాగరాజు అన్నారు. శుక్రవారం పోలీసులు, వ్యవసాయ శాఖ



అధికారులు ఉమ్మడిగా కూసుమంచి లోని పలు విత్తన, ఎరువులు దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు కూసుమంచి వ్యవసాయ శాఖ ఏవో వాణి , ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాపులను సందర్శించి, విక్రయాల రికార్డులు, స్టాక్ వివరాలు, లైసెన్సులు, బిల్లుల నిర్వహణ, నిల్వల పరిస్థితులను క్షుణ్ణంగా పరిశీలించామన్నారు. రైతులకు విక్రయిస్తున్న విత్తనాలు, ఎరువులు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అనే విషయాన్ని తనిఖీ చేసినట్లు తెలిపారు. అలాగే ప్యాకెట్లపై ఉన్న వివరాలు, తయారీ తేదీలు, గడువు తేదీలు, కంపెనీ గుర్తింపు తదితర అంశాలను పరిశీలించారు.రైతులను మోసం చేసే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదన్నారు. నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు లేదా నాసిరకం పురుగుమందులు విక్రయిస్తున్నట్లు గుర్తిస్తే సంబంధిత దుకాణాల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అవసరమైతే కేసులు నమోదు చేసి, పీడీ యాక్ట్ కింద కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో ఆత్మ పీడీ సరిత, ఏ ఓ వాణి, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

*నేలకొండపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నేలకొండపల్లి లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మండల



కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. బర్త్ డే కేక్ ను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొడాలి గోవిందరావు కట్ చేసి అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మండల కాంగ్రెస్ నాయకులు మామిడి వెంకన్న, జెర్రిపోతుల అంజని, బచ్చలకూరి నాగరాజు, రాయపూడి నవీన్, నల్లాని మల్లికార్జున్, పసుపులేటి ఉపేందర్, లక్కం ఏడుకొండలు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, రాయపూడి రోహిత్, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీ ఎల్ ఓ లకు కిట్లు పంపిణీ చేసిన అధికారులు

*కూసుమంచి, జూన్ 19(ప్రభాతవార్త ) :*

సర్ ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం సూచించారు. కూసుమంచి మండలం లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఎస్ ఐ ఆర్ ఓటర్ లిస్టు ల




ప్రక్షాళన నిమిత్తం మండలంలోని 67 పోలింగ్ బూతులకు సంబంధించి బి ఎల్ ఓ , సూపర్వైజర్లు వివిధ రాజకీయ పార్టీల బి ఎల్ ఏ ల తో ఓటర్ లిస్టు పైన ఒకరోజు శిక్షణ కార్యక్రమం మాస్టర్ ట్రైనీల ద్వారా కూసుమంచి రైతు వేదిక నందు శుక్రవారం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం మాట్లాడుతూ ఓటర్ లిస్టు ప్రక్షాళన లో అందరూ పాల్గొని తమ వివరాలను బిఎల్ఓ లకు అందజేయవలసినదిగా అవగాహన కల్పించడం జరిగినది. బీ ఎల్ ఓ లకు కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ఎన్నికల అధికారి సదానందం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తహశీల్దార్ సైదులు, ఎంపీడీవో జస్వంత్ కుమార్, మాస్టర్ ట్రైనీలు పాపారావు, అనంత కుమార్, సూపర్వైజర్లు, బిఎల్ఓ లు పాల్గొన్నారు




## తల్లాడ లో ఘనంగా రాహుల్ జన్మదిన వేడుక లు..

*తల్లాడ జూన్ 19 :ప్రభాతవార్త*



తల్లాడ లో కాంగ్రెస్ పక్ష నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగునూరు లక్ష్మిరెడ్డి అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేక్ కట్ చేసి కార్యకర్తలకు తినిపించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ పిసిసి కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు తదితరులు పాల్గొన్నారు

## దేవాలయం ప్రక్కన ఉన్న మద్యం దుకాణం తొలగించాలి

*దమ్మపేట రూరల్ జూలై 19 ప్రభాతవార్త :*

నాగేంద్ర స్వామి దేవాలయం పక్కన ఉన్న మద్యం దుకాణం వెంటనే తొలగించాలని బిజెపి నాయకులు తంబల రవి పంచాయతీ కార్యదర్శికి బిజెపి నాయకులతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయం ప్రక్కన మద్యం దుకాణాన్ని తొలగించాలని గత కొంతకాలంగా అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కానీ ఆ మద్యం దుకాణం పై అధికారులు చర్యలు తీసుకోలేదని మరో మారు పంచాయతీ కార్యదర్శి వినతిపత్రం అందించడం జరిగిందన్నారు. మద్యం దుకాణం వల్ల భక్తుల మనోభావాలు దెబ్బతింటున్నాయని మద్యం దుకాణం తొలగించకపోతే బిజెపి ఆధ్వర్యంలో నిరహాదీక్ష చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు గూడ ముత్యాలరావు, పూచి ప్రసాద్, కారం రత్నకుమారి తదితరులు పాల్గొన్నారు.



## అమరజీవి కోటేశ్వరరావు ఆశయాలు సాధించాలి

*నేలకొండపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:*

సిపిఎం నాయకుడు అమరజీవి అడపాల కోటేశ్వరరావు ఆశయాల సాధన కోసం పార్టీ శ్రేణులు కృషి చేయాలని సిపిఎం జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కే.వి రామిరెడ్డి పిలుపు ఇచ్చారు. శుక్రవారం నేలకొండపల్లి లోని సిపిఎం కార్యాలయం నందు మండల సిపిఎం పార్టీ మాజీ కార్యదర్శి అమరజీవి అడపాల కోటేశ్వరరావు 18వ వర్ధంతి సభ జరిగింది. ఈ సందర్భంగా అమరజీవి అడపాల కోటేశ్వరరావు చిత్రపటానికి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు వల్లంచెట్ల భాస్కరరావు, సిపిఎం నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, కోడూరి వెంకటాచారి, కోటేశ్వరరావు, సామాల మల్లికార్జునరావు, బొడ్డు బాబురావు, తెల్లమేకల శేషబాబు తదితరులు పాల్గొన్నారు.



# నీటిపారుదల ప్రాజెక్టుల భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

**ఆర్అండ్ఆర్,ఇరిగేషన్ భూ సేకరణ కమిషన ర్ కె శివకుమార్ నాయుడు**

**భూసేకరణ, పరిహారం చెల్లింపుల పురోగతిపై అధికారులతో సమీక్ష**



**అశ్వాపురం,ప్రభాతవార్త,జూన్ 19**

జిల్లాలో కొనసాగుతున్న నీటిపారుదల ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ ప్రక్రియను వేగవంతం చేసి, పెండింగ్ అంశాలను సత్వరమే పరిష్కరించాలని ఆర్, ఆర్, ఇరిగేషన్ భూసేకరణ కమిషనర్ కె. శివకుమార్ నాయుడు అధికారులను ఆదేశించారు. శుక్ర వారం అశ్వాపురం మండలంలోని సీతమ్మసాగర్ ప్రాజెక్టు, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మొదటి పంప్ హౌస్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలి ంచిన అనంతరం బీజీ కొత్తూరులోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ మొదటి పంప్ హౌస్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి భూసేకరణ పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు,సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసుబొంత, సింగభూపాలెం ప్రాజెక్టులతో పాటు ఇతర సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ, పరిహారం చెల్లింపులు, అటవీ అనుమతులు, సర్వే పనులు, కోర్టు కేసుల పురోగతిపై ప్రాజెక్టుల వారీగా సమీక్షి ంచారు. ప్రాజెక్టుల అమలులో ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించి,భూసేకరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.రైతులకు న్యాయమైన పరిహారం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అవార్డుల జారీ మరియు పరిహారం చెల్లింపుల ప్రక్రియలో ఎలాంటి జాప్యం జరగకుండా చూడాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. రెవెన్యూ,నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పెండింగ్ అంశాలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులు నిర్దేశిత గడువులోగా పూర్తయ్యేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.సమీక్ష సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ఫేజ్-1 కింద 1,522 ఎకరాల భూసేకరణకు గాను మొత్తం అవార్డులు జారీ చేసినట్లు తెలిపారు. ఫేజ్-2లో 2,365 ఎకరాలకు అవార్డులు జారీ చేసి భూనిర్వాసితులకు పరిహారం చెల్లించినట్లు పేర్కొన్నారు. ఫేజ్-3లో 1,621 ఎకరాలకు గాను 1,350 ఎకరాలకు అవార్డులు జారీ చేయగా, 903 ఎకరాలకు పరిహారం చెల్లించి భూములను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. మిగిలిన భూములకు సంబంధించి ప్రభుత్వ నిధులు అందిన వెంటనే పరిహారం చెల్లింపులు పూర్తి చేస్తామని చెప్పారు. డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీలు-1, 2, 6లకు సంబంధించిన భూసేకరణ పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు.అలాగే సీతమ్మసాగర్ బహుళార్థక ప్రాజెక్టు, పులుసు బొంత, సింగభూపాలెం ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ పురోగతిని కమిషనర్‌కు వివరించారు. భూసేకరణ ప్రక్రియను మరింత వేగవంతం చేసేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, సూపరింటెండింగ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి, ల్యాండ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, ఎస్‌డీఎల్‌సీలు రవీంద్రనాథ్, వెంకట్రావు, మండల తహసీల్దార్లు, భూసేకరణ విభాగ అధికారులు రమేష్,యాసీన్ పాషా తదితరులు పాల్గొన్నారు.




# ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విజయవంతం చేయాలి

**రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**ఖమ్మం, జూన్ 19, ప్రభాతవార్త**

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా విజయవంతం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 25వ తేదీ నుంచి జూలై 24వ తేదీ వరకు బూత్ స్థాయి అధికారులు ప్రతి ఇంటికి ఎన్యూమరేషన్ ఫారాలు అందజేయడం, ఫారం పూర్తి చేసిన తర్వాత తిరిగి తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు ముఖ్యపాత్ర పోషిస్తారని, పట్టణాలలో మ్యాపింగ్, అన్ మ్యాపింగ్ విభాగాలుగా సమాచారాన్ని విభజించి సవరణ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు. బూత్ స్థాయి అధికారులు, బూత్ స్థాయి ఏజెంట్లకు సమావేశాలు నిర్వహించి సంబంధిత ఫోటోలు, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. ఎన్యుమరేషన్ ఫారాలు స్థానిక భాషలో ముద్రించబడతాయని, బూత్ స్థాయి అధికారుల ద్వారా ఓటర్లకు అందజేయబడిన ఎన్యూమరేషన్ ఫారాలు తీసుకొని సంబంధిత పోర్టల్ లో అప్లోడ్ చేయాలని తెలిపారు. జిల్లా స్థాయిలో కలెక్టర్లు, ఈ ఆర్ ఓ లు క్షేత్రస్థాయిలో తరచుగా పర్యటించి సమగ్ర సవరణ కార్యక్రమాన్ని పరిశీలించాలని తెలిపారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై మీడియా ద్వారా ప్రజలకు తెలియజేయాలని, మ్యాపింగ్ చేయబడని ఓటర్ల వివరాలను అప్డేట్ ఆప్షన్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. జూలై 24వ తేదీ లోగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పూర్తి చేయడం జరుగుతుందని, జూలై 31వ తేదీన ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించడం జరుగుతుందని, జూలై 31వ తేదీ నుంచి ఆగస్టు 30వ తేదీ వరకు అభ్యంతరాల స్వీకరణ, జూలై 31వ తేదీ నుంచి సెప్టెంబర్ 28వ తేదీ వరకు అభ్యంతరాల పరిష్కరణ, అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురణ జరుగుతుందని తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలని, మీటింగ్ మినిట్స్ నమోదు చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణలో భాగంగా ప్రతి పోలింగ్ కేంద్రంలో 1 వేయి 200 మందికి మించి ఓటర్లు ఉండకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల సంబంధించిన బూత్ స్థాయి అధికారుల వివరాలు ప్రజలందరికీ తెలిసేలా ప్రచారం చేయాలని, బూత్ స్థాయి అధికారులకు వృద్ధ, అనారోగ్య, దివ్యాంగ ఓటర్ల నమోదు విషయంపై ప్రత్యేక శిక్షణ అందించాలని తెలిపారు. ఒకే కుటుంబం సంబంధించిన ఓటర్లందరూ ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మీడియా, సోషల్ మీడియా ద్వారా వచ్చే ప్రతికూల వార్తలపై వెంటనే స్పందించాలని, తప్పుడు ప్రచారాన్ని నిరోధించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, ఓటరు జాబితా ప్రత్యే!!!కసమగ్ర సవరణ కార్యక్రమం పురస్కరించుకొని జిల్లాలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించామన్నారు. బూత్ స్థాయి అధికారులకు, బూత్ స్థాయి ఏజెంట్లకు శిక్షణా కార్యక్రమాలు చేపట్టామన్నారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంపై జిల్లాలో బ్యానర్లు, హోర్డింగ్ల ద్వారా, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాకు ప్రచార సామాగ్రి, బూత్ స్థాయి అధికారుల కిట్లు చేరినట్లు అన్నారు. ఎన్యుమరేషన్ ఫారాల పూర్తి, ఏ ఏ ధృవీకరణలు తీసుకోవాలో బూత్ స్థాయి అధికారులకు పూర్తి అవగాహన కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సదానందం, ఖమ్మం ఆర్డీవో శ్రీనివాస్, కలెక్టరేట్ ఎన్నికల విభాగ సూపరింటెండెంట్ ఎం ఏ. రాజు, డిటి అన్సారీ, ఎన్నికల విభాగ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వాహనాదారులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ మళ్లింపు చర్యలు

**లోతు వాగు రైల్వే ఓవర్ బ్రిడ్జి మరమత్తు పనులను పరిశీలించిన ఎస్పీ**

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 19 ప్రభాతవార్త:**

ఇల్లందు క్రాస్ రోడ్ నుండి బొమ్మనపల్లి క్రాస్ రోడ్ మధ్యన ఉన్న లోతు వాగు గ్రామం వద్ద జాతీయ రహదారి పై బ్రిడ్జ్ మరమ్మత్తు పనుల నేపథ్యంలో శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్, బొమ్మనపల్లి క్రాస్ రోడ్, లోతువాగు బ్రిడ్జి దగ్గర ట్రాఫిక్ మళ్లింపు ఏర్పాట్లను నిశితంగా తనిఖీ చేసి అధికారులకు పలు సూచనలు చేశారు. ట్రాఫిక్ మళ్లింపు వల్ల స్థానిక ప్రజలకు, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకోవాలని, మళ్లింపు పాయింట్ల వద్ద స్పష్టమైన సూచిక బోర్డులతో పాటు, బారికేడ్లను ఏర్పాటు చేయాలని సూచించారు. రాత్రి సమయాలలో రిఫ్లెక్టివ్ జాకెట్స్ ధరించి ట్రాఫిక్ మళ్లింపు చేయాలని సూచించారు. పనులను వేగంగా పూర్తి అయ్యేలా చూస్తూనే, ట్రాఫిక్ జామ్ కాకుండా స్థానిక ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్ సిబ్బంది నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. మరమ్మత్తులు పూర్తి అయ్యేంతవరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేస్తూ త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల, రైల్వే అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాకాలంలో థర్మల్ కేంద్రాలకు సరిపడా బొగ్గు సరఫరా



**సింగరేణి, తెలంగాణ జెన్ కో సమన్వయ సమావేశం**

**సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి**

**కొత్తగూడెం, జూన్ 19 ప్రభాతవార్త:**

వర్షాకాలంలో బొగ్గు ఉత్పత్తికి కొంత ఆటంకం కలుగుతుందని, అయినప్పటికీ రాష్ట్ర విద్యుత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర థర్మల్ విద్యుత్ కేంద్రాలకు తగినంత బొగ్గును అందిస్తామని సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి పేర్కొన్నారు. హైదరాబాద్ సింగరేణి భవన్లో శుక్రవారం తెలంగాణ జెన్ కో ఛైర్మన్ డాక్టర్ హరీష్ సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతిని కలిశారు. థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరాపై చర్చించారు. వర్షాకాలంలో యాదాద్రి సహా అన్ని థర్మల్ కేంద్రాల్లోనూ విద్యుత్ ఉత్పత్తికి విఘాతం కలగకుండా నాణ్యమైన బొగ్గును తగినంతగా సరఫరాపై చర్చించారు.దీనిపై సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి స్పందిస్తూ.. సింగరేణి సంస్థ ఉత్పత్తి చేసే బొగ్గులో దాదాపు 93 శాతం బొగ్గు ఓపెన్ కాస్ట్ గనుల నుంచే వస్తుందని, భారీ వర్షాలు కురిసినప్పుడు ఓపెన్ కాస్ట్ గనుల్లో బొగ్గు ఉత్పత్తికి తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని పేర్కొన్నారు. రాష్ట్ర విద్యుత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని థర్మల్ కేంద్రాలకు తగినంత బొగ్గు సరఫరా కోసం ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. వర్ష ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని ఇప్పటికే అన్ని ఓపెన్ కాస్ట్ గనులలో అనేక ముందస్తు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వర్షాకాలంలో థర్మల్ విద్యుత్ కేంద్రాలకు సరఫరా చేయాల్సి ఉన్న బొగ్గు పరిమాణం గురించి స్టాక్ గురించి కూలంకషంగా చర్చించారు. సింగరేణి సంస్థ రాష్ట్రంలోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు ఏడాదికి దాదాపు 28 మిలియన్ టన్నుల బొగ్గును సరఫరా చేస్తుంది. రోజుకు 60 నుంచి 70 వేల టన్నుల బొగ్గును సరఫరా చేస్తున్నట్లు సింగరేణి డైరెక్టర్లు వివరించారు. తెలంగాణ విద్యుత్ అవసరాలకు విఘాతం కలగకుండా చూడాలని సీఎండీ స్పష్టం చేశారు. బొగ్గు నాణ్యత విషయంలోనూ రాజీ పడకూడదని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సింగరేణి డైరెక్టర్లు ఎల్ వి. సూర్యనారాయణ(ఆపరేషన్స్), డైరెక్టర్ కె. వెంకటేశ్వర్లు (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), జనరల్ మేనేజర్ (కో ఆర్డినేషన్ అండ్ మార్కెటింగ్) తాడబోయిన శ్రీనివాస్, తెలంగాణ జెన్ కో ఈడీ నగ్యా, డైరెక్టర్ రాజశేఖర్, సీఈ లక్ష్మయ్య తదితరులుఅధికారులు పాల్గొన్నారు.